నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
శుక్రవారం
15 మార్చి
2024
పేజీలు 8
అమరావతి
గుంటూరు, కృష్ణా

# పశ్చిమ సెగ్మెంట్ టీడీపీ అభ్యర్థిగా మాధవీ పోటీ..!



- విడదల రజనీపై టీడీపీ షాకింగ్ ఈక్వేషన్
- బీసీ కార్డు ప్రయోగించిన చంద్రబాబు

గుంటూరు పశ్చిమ అసెంబ్లీ సెగ్మెంట్ నుంచి వచ్చే ఎన్నికల్లో పోటీ చేసేందుకు తెలుగుదేశం కొత్త అస్త్రాన్ని ప్రయోగించింది. బిసి సామాజిక వర్గానికి చెందిన మహిళా అభ్యర్థి నీ. పిడుగురాళ్ల మాధవి రంగంలోకి దించారు. వైకాపా రెండు నెలల క్రితమే చిలకలూరిపేట ఎమ్మెల్యేగా ఉన్న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడుదల రజిని నీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గం అభ్యర్థిగా ప్రకటించారు. ఈమె కూడా బీసీ సామాజిక వర్గానికి చెందిన మహిళ. దీంతో ఈసారి గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో పోటీ రసవత్తరంగా సాగే అవకాశం ఉంది.



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** గత 15 రోజుల నుంచి టిడిపి అభ్యర్థిగా మాధవి పేరు తెరమీదకి వచ్చింది. అప్పటినుంచి ఈ టికెట్ ఆశిస్తున్న తెదేపా పార్టీ సామాజిక వర్గానికి చెందిన అనేకమంది నాయకులు వెనక్కి తగ్గారు. కొంతమంది నాయకులకు తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు ఈసారి గుంటూరు పశ్చిమ నుంచి మహిళను నిలుపుతున్నట్టు చెప్పినట్లు తెలిసింది. ఇదిలా ఉండగా గత 15 రోజులు క్రితం గల్లా మాధవి పేరుతో పిడుగురాళ్ల మాధవి

మిగతా 2లో



పెదకాకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కంతేటి యలమందరావు .. 2లో



పరిపాలన చేతకాదు... చెబితే వినరు..: మాజీ ఎమ్మెల్యే సొమ్ము .. 3లో

## కొడాలి నాని ఓట్లకోసం చేసే విగ్రహ రాజకీయాలు పనిచేయవు : వెనిగండ్ల రాము

**గుడివాడ నడి బొడ్డున అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు తాను హామీఇస్తే భయపడి, హడావిడిగా ఎమ్మెల్యే శంకుస్థాపన చేశాడని విమర్శ**

**గుడివాడ, మేజర్ న్యూస్:** కొడాలి నాని ఓట్లకోసం చేసే విగ్రహ రాజకీయాలు పనిచేయవని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గుడివాడ నడిబొడ్డున అంబేద్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటుకు తాను హామీఇస్తే భయపడి, ఎమ్మెల్యే కొడాలి నాని హడావిడిగా శంకుస్థాపన చేశాడని రాము విమర్శించారు. అంబేద్కర్ కాంస్య విగ్రహం పెట్టించేది నేనే, ప్రారంభించేది కూడా తానేనని ఆయన పేర్కొన్నారు. చేసే పనిలో నిబద్ధత, నిజాయితీ ఉండాలని ఓట్ల కోసం విగ్రహ రాజకీయం చేయకూడదన్నారు. ఎమ్మెల్యేగా 20ఏళ్లు అధికారం ఇస్తే అంబేద్కర్ పై ప్రేమ ఇప్పుడు పుట్టుకొచ్చిందా అని ప్రశ్నించారు. అన్నిరకాలుగా



మిగతా 2లో



**విధేయతకు చంద్రబాబు పట్టం కట్టారు.. పార్టీ క్రియాశీలక రాజకీయాల్లో గత కొంతకాలం నుంచి అలుపెరగని పోరాటం చేస్తున్న ముస్లిం మైనార్టీ నాయకుడు నసీర్ అహ్మద్ కు గుంటూరు తూర్పు నియోజక వర్గం టికెట్ కేటాయించారు. ఆయన అభ్యర్థిత్వాన్ని పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు గురువారం ప్రకటించారు. దీంతో తూర్పు నియోజకవర్గంలో ఆయన అభిమానుల్లో ఉత్సాహం ఉరకలెత్తుతోంది.**



## విధేయతకు పట్టం కట్టిన చంద్రబాబు

**గుంటూరు తూర్పు తెదేపా అభ్యర్థిగా నసీర్ ఎంపిక**
**నసీర్ కు మద్దతిస్తున్న తెదేపా వర్గాలు**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు పార్టీ పరంగా పిలుపునిచ్చిన పలు కార్యక్రమాలను తూర్పు నియోజకవర్గంలో విజయవంతంగా కొనసాగించి అటు చంద్రబాబు నాయుడు ఇటు లోకేష్ మన్ననలు అందుకున్నారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో గుంటూరు తూర్పు నుంచి వైకాపా అభ్యర్థి షేక్ ముస్తఫా పై తెదేపా అభ్యర్థిగా పోటీ చేసి ఓటమిపాలయ్యారు. ఓటమి చెందిన ఏమాత్రం వెనుకంజ వేయకుండా పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడంలో నసీర్ సఫలీకృతులయ్యారని ఆ పార్టీ నాయకులు చెబుతున్నారు. పార్టీ క్యాడర్ ను సమైక్యంగా ముందుకు నడపడంలో ఆయన విజయం సాధించడంతో నియోజకవర్గంలో ఎలాంటి అసమ్మతి లేకుండా చేసుకోగలిగారు. ఓటు లేని వారిని

మిగతా 2లో

## సీటార్ దంత వైద్య కళాశాలకు న్యాక్ A గుర్తింపు



**పెదకాకాని మేజర్ న్యూస్:** తక్కెళ్ళపాడులోని సీటార్ దంత వైద్య కళాశాలకు నేషనల్ అస్సెస్మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ (NAAC), భారత ప్రభుత్వ సంస్థచే న్యాక్ A గుర్తింపు లభించినది. మొదటి ప్రయత్నములోనే న్యాక్ A గుర్తింపు సాధించి దేశంలోనే అతికొద్ది దంత వైద్య కళాశాలల సరసన చేరడము గర్వించదగిన విషయము. రెండు తెలుగు రాష్ట్రాలల్లోనే న్యాక్ A గుర్తింపు పొందిన తొలి కళాశాల కావడము నిజంగా హర్షించదగిన విషయము. జనవరి నెలలో జరిగిన న్యాక్ తనిఖీల్లో నవీన పద్ధతులలో అత్యుత్తమ విద్యాబోధన,

మిగతా 2లో

## ఈ గడ్డ పెమ్మసాని అడ్డా

- వందల లారీల ఇసుక తరలించుకుపోతున్నారు.
- భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయి
- మా జోలికొస్తే మాత్రం గాంధీగిరి చెల్లదు
- కొల్లిపర మండల టిడిపి-జనసేన నాయకుల సమావేశంలో డాక్టర్ పెమ్మసాని.



**తెనాలి, మేజర్ న్యూస్:** 'నేను ఈరోజు ఇంతటి వాడిని కావడానికి అమెరికాలోని శ్వేత, నల్ల జాతీయులే కారణం. కానీ ఏపీలోని ఈ ప్రభుత్వం దిక్కుమాలిన కుల రాజకీయాలతో అంటకాగుతోంది. నాకు నష్టం జరిగినా పర్వాలేదు కానీ, నా కార్యకర్తలు, నాయకుల జోలికి వస్తే ఊరుకోబోం, చెయ్యి ఎత్తుతానంటే గాంధీగిరి అంటూ కూర్చోలేం. ఈ గడ్డ పెమ్మసాని అడ్డాగా మార్చి తీరుతాం.' అంటూ టిడిపి నాయకులు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడారు. తెనాలి నియోజకవర్గ పర్యటనలో భాగంగా ఆయన తెనాలి, కొల్లిపర, అంగలకుదురు తదితర ప్రాంతాల్లో గురువారం పర్యటించారు. పర్యటనలో భాగంగా కొల్లిపర మండల టిడిపి, జనసేన, బిజెపి నాయకుల ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా నాదెండ్ల మనోహర్‌తో కలిసి డాక్టర్ పెమ్మసాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా

మిగతా 2లో

## పెదకాకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కంతేటి యలమందరావు



పెదకాకాని మేజర్ న్యూస్ : రెండోసారి పెదకాకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియామక పత్రాన్ని అందుకోవడం చాలా సంతోషంగా ఉంది షర్మిల అధ్యక్షతన వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్వలి జిల్లా అధ్యక్షులు లింగం శెట్టి ఈశ్వర రావు వీళ్ళ ఆధ్వర్యంలో గుంటూరు జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలంగా పనిచేస్తుంది అని షర్మిల ఒక మంచి సర్వేతో మళ్లీ సమర్థులైన వారిని అధ్యక్షులుగా వార్డు ప్రెసిడెంట్ గా నియమించడం జరిగింది ఈ సందర్భంగా ఈరోజు గుంటూరు డిసిసి ఆఫీసులో మస్తాన్వలి లింగం శెట్టి ఈశ్వర్ రావు చేతుల మీదుగా నియామక పత్రం కంతేటి యలమందరావు . అందుకున్నారు ఈ సందర్భంగా కంతేటి ఎలమందరావు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో వైయస్ షర్మిల నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి నూతన కమిటీలను వేసి కాంగ్రెస్ పార్టీని గెలుపు దిశగా ముందుకు తీసుకువెళ్లి రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేయడానికి మా వంతు మేము కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీలో నమ్మకమైన కార్యకర్తగా పనిచేస్తానని పేర్కొన్నారు రెండవసారి మండల అధ్యక్షుడుగా నియామకమైన కంతేటి యలమందరావు కి శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో మస్తాన్ వలి. లింగం శెట్టి ఈశ్వరరావు. గడ్డం విజయ పాల్ . వెంకట్ రెడ్డి. చిన్న పోల్ రెడ్డి. మీరావాలి. మొహిద్దిన్ భాష. పెద్ద రంగయ్య. కొచ్చర్ల సుగుణ రావు. కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారు.

## విధేయతకు పట్టం కట్టిన చంద్రబాబు

**మొదటిపేజి తరువాయి**

గుర్తించి ప్రత్యేక క్యాంపులు పెట్టి ఓటు హక్కు కల్పించేందుకు నసీర్ తీసుకున్న చర్యలు తెదేపా అధిష్టానాన్ని ఆకట్టుకున్నాయి. అంతేకాదు ఎంపీ 2019 పార్లమెంటు ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన ప్రస్తుత ఎంపీ గల్లా జయదేవ్, 2024 లో పోటీలో ఉన్న తెదేపా గుంటూరు పార్లమెంటు ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ తో సఖ్యతగా ఉండటం వల్ల నసీర్ అహ్మద్ కు బాగా కలిసి వచ్చిందని పార్టీ నాయకులు చెబుతున్నారు. ఈసారి జరిగే ఎన్నికల్లో ఎలాగైనా గెలిచి తీరాలనే పట్టుదలతో ఆయన వ్రతం చేస్తున్నారు. తూర్పు సెగ్మెంట్లో నసీర్ అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకించేవాళ్లు లేకపోవడం, గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ రాజకీయాల్లో కీలక నేతలుగా ఉండి చక్రం తిప్పుతున్న పలువురు నాయకులు కూడా నసీర్ అభ్యర్థిత్వాన్ని సమర్ధించడం ఆయనకు కలిసి వచ్చే అంశంగా భావిస్తున్నారు. ఇప్పటికే గుంటూరు ఎంపీ అభ్యర్థి గా పోటీలో ఉన్న పెమ్మసాని చంద్రశేఖర్ ను రెండు దఫాలుగా గుంటూరు తూర్పు నియోజకవర్గం లో పర్యటింపజేసి ఆయన అభిమానాన్ని కూడా పొందగలిగారు. దీంతో పాటు జనసేన పార్టీ గుంటూరు పట్టణ అధ్యక్షులు నేరెళ్ల సురేష్ మద్దతు కూడా పొందటంలో నసీర్ సఫలీకృతులు కాగలిగారు. జనసేన పార్టీతో పొత్తు ఉన్నప్పటి నుంచి ఆ పార్టీ నాయకులతో కలిసిమెలిసి కార్యక్రమాలు కొనసాగించడంలో విజయం సాధించగలిగా రు. ఇలా అన్ని అంశాలను పరిగణలోకి తీసుకున్న తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు నసీర్ కు టికెట్ కేటాయించారు.

## కొడాలి నాని ఓట్లకోసం చేసే విగ్రహ రాజకీయాలు పనిచేయవు : వెనిగండ్ల రాము

**మొదటిపేజి తరువాయి**

దళితులను వంచించి ఎన్నికలప్పుడు వారి ఓట్లకోసం వారిపై ప్రేమ ఇప్పుడు పుట్టుకొచ్చిందా అన్నారు. నీ బతుకంత ఇంతేనా, చివరి రోజుల్లో అయినా నిజాయితీగా ఉండు. ఓట్ల కోసం నువ్వు చేసే ఫీట్లు ఎవరూ నమ్మరన్నారు. రెండు రోజుల్లో దిగిపోయేవాడు విగ్రహాన్ని ఎలా ఏర్పాటు చేస్తాడని, ఎలక్షన్ కోడ్ వస్తుందని తెలిసి కూడా దళిత సోదరులను మోసం చేస్తున్నాడని గుర్తుచేశారు. నీ చాప్టర్ ఇక క్లోజ్, ఇవే నీకు చివరి ఎన్నికలు. గుడివాడ ప్రజలు నీపై ప్రతీకారం తీర్చుకోవడానికి రెడీగా ఉన్నారని టీడీపీ అభ్యర్థి వెనిగండ్ల రాము విగ్రహ రాజకీయాలపై మండిపడ్డారు.

## సీబార్ దంత వైద్య కళాశాలకు న్యాక్ A గుర్తింపు

**మొదటిపేజి తరువాయి**

అధునాతన దంత వైద్య పద్ధతులు, దంత వైద్య పరిశోధనలు, సామాజిక దంత వైద్య శిబిరాల నిర్వహణ మొదలగు అంశాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరచి సిబార్ దంత వైద్య కళాశాల ఈ ఘనతను సాధించింది. ఈ సందర్భంగా కళాశాల డీన్ డాఎం ఎల్. కృష్ణ ప్రసాద్ గారు అధ్యాపకులను, విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు. ఈ గుర్తింపుతో రాబోయే రోజుల్లో సిబార్ దంత వైద్య కళాశాలకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వివిధ కళాశాలలు, విశ్వవిద్యాలయాలతో కలిసి సంయుక్త పరిశోధనలు, దంత వైద్య విద్యలో నూతన ఒరవడులు మొదలగు అంశాలపై పనిచేసే అవకాశం లభిస్తుందని తెలిపారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని గుడివాడలోనే కాదు తన ఇంట్లో ఏర్పాటు చేయడానికి కూడా అభ్యంతరం లేదు

- **నెహ్రూచౌక్ లో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు ఎస్సీ కమిషన్ ఛైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ తో కలిసి బౌద్ధ విధానంలో శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కొడాలి నాని**
- **వారం, పది రోజుల్లో తన సొంత ఖర్చుతో అంబేద్కర్ కాంస్య విగ్రహ ఏర్పాటుకు ఎమ్మెల్యే హామీ**



**గుడివాడ, మేజర్ న్యూస్:** అంబేద్కర్ విగ్రహాన్ని గుడివాడలోనే కాదు తన ఇంట్లో ఏర్పాటు చేయడానికి కూడా అభ్యంతరం లేదని ఎమ్మెల్యే కొడాలి నాని పేర్కొన్నారు. నెహ్రూచౌక్ లో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు ఎస్సీ కమిషన్ ఛైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ తో కలిసి బౌద్ధ విధానంలో ఎమ్మెల్యే కొడాలి నాని గురువారం శంకుస్థాపన చేశారు. వారం, పది రోజుల్లో తన సొంత ఖర్చుతో అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని నెహ్రూచౌక్ లో ఏర్పాటు చేస్తానని ఎమ్మెల్యే చెప్పడంతో దళిత, బడుగు, బలహీన, మైనార్టీ వర్గాల నాయకులు, అంబేద్కర్ వాదులు, అభిమానులు కరతాళ ధ్వనులతో ఎమ్మెల్యే వ్యాఖ్యలను ఆహ్వానించారు. అంబేద్కర్ దిక్సూచిగానే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు శంకుస్థాపన చేసే మహాభాగ్యం తనకు రావడం పూర్వజన్మ సుకృతంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఫ్లైఓవర్ విస్తరణలో భాగంగా కోతి బొమ్మ సెంటర్లో అంబేద్కర్ విగ్రహాన్ని తొలగిస్తుండగా, ఆయనను గౌరవించాలనే ఉద్దేశంతో తొలగించిన విగ్రహానికి ప్రతిగా గుడివాడ నెహ్రూ చౌక్ సెంటర్లో విగ్రహన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే నాని తెలిపారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి అంబేద్కర్ దిక్సూచి అని, విజయవాడ నడిబొడ్డున రూ. 900 కోట్ల ఖరీదైన స్థలంలో రూ. 450 కోట్ల నిధులతో అనేక ప్రత్యేకతలతో, ప్రపంచంలోనే అతి ఎత్తైన అంబేద్కర్ విగ్రహాన్ని సీఎం జగన్ నెలకొల్పారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాని గుర్తుచేశారు. నెహ్రూచౌక్ లో అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని తనసొంత నిధులతో ఏర్పాటు చేస్తానని ఎమ్మెల్యే కొడాలి నాని చెప్పడం శుభపరిణామమని ఎస్సీ కమీషన్ ఛైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా కొడాలి నాని తన 20ఏళ్ల ప్రస్థానంలో దళితజాతి ఆదరణ ఎంతో ఉందన్నారు. బయట నుండి వచ్చిన నేతలను నమ్మవద్దని కొడాలి నానికి అండగా ఉండాలని దళిత, బహుజన, మైనార్టీ వర్గాలను కోరారు. తొలుత నెహ్రూచౌక్ ప్రాంగణంలో బుద్ధ భగవానుడు, అంబేద్కర్ చిత్రపటాలకు నాయకులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే నాని, విక్టర్ ప్రసాద్ విగ్రహ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. గుడివాడ నడిబొడ్డున బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు సహకరించిన ఎమ్మెల్యే కొడాలి నానికు దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు, అంబేద్కర్ వాదులు ధన్యవాదాలు తెలియచేశారు. విగ్రహ సంస్థాపన కార్యక్రమంలో గుడివాడ నియోజకవర్గ దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు పొంగులేటి జయరాజు, కారె జోసఫ్, మెండ కిరణ్ కుమార్, బెజ్జం సువర్ణ రాజు, కాకొల్లు రాజారెడ్డి, బొడ్డు చంటి, దోనే కోటి బాబు, వైసిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు రేమల్లి నీలాకాంత్, మార్కెట్ యార్డ్ చైర్మన్ మట్టా నాగమణి జాన్ విక్టర్, ఎంపీపీ పెయ్యల ఆదాం, పట్టణ వైసీపీ అధ్యక్షుడు గొర్ల శ్రీను, వైసీపీ జిల్లా యూత్ అధ్యక్షుడు మాల కాళీ, దళిత సంఘాల నాయకులు గుదేరవి, దాసరి చిన్ని, పట్టా సీతయ్య,పొంగులేటి కుమార్, ఏలేటి విలియం జోషి, జి.రాజేంద్ర ప్రసాద్, తోట రాజేష్, కారె శ్రీనివాసరావు, మాతంగి మమ్మీ,తాళ్లూరి పేద నాగేశ్వరరావు, రావూరి రాజు, కాకొల్లు ప్రసాద్, మామిళ్ళ రాజేష్, ఎలీషా, తాళ్లూరి ప్రశాంత్, తంటేపూడి మోహనరావు, తంటేపూడి అనిల్, కర్రే నాని, శేషం నిర్మల, బొజ్జగాని కోటమ్మ, అసిలేటి అర్జునరావు, బొడ్డు గ్రేసి వజ్రం, మెరుగు లుర్ధు మేరీ, కే. రవి కాంత్, బొడ్డు చంటి, మొంద్రు వేంకటేశ్వర రావు, బొమ్మినిడు వెంకటేశ్వరరావు, కే.జే విక్టర్ పాల్, కొర్నిపాటి గణపతి, వైసిపి విద్యార్థి విభాగ జిల్లా అధ్యక్షుడు కల్లేపల్లి పవన్, వైఎస్ఆర్సిపి నాయకులు నైనవరపు శేషుబాబు,ముదెడ్ల ఉమా, మాదాసు వెంకటలక్ష్మి, అగస్త్యరాజు కృష్ణమోహన్, శేక్ బాజీ,క్రేన్ బాబీ, వల్లూరుపల్లి సుధాకర్, గిరిశెట్టి నరసింహారావు, సురేఖ, సింగిరెడ్డి గంగారిన్, పుల్లేటికుర్తి కృష్ణ, గిరి బాబాయ్, తోట సాయికుమార్, చుండి బాబీ, జ్యోతుల మణికంఠ, పింకీ, డాక్టర్ ఆర్కే, గుడివాడ ఎలక్షన్ డిటి లోకరాజు, ఆర్ ఐ నాగబాబు, పెద్ద సంఖ్యలో అం బేద్కర్ అభిమానులు, యువత, దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు పాల్గొన్నారు.

## గుంటూరు పశ్చిమ సెగ్మెంట్ నుంచి తెదేపా అభ్యర్థిగా మాధవి పోటీ

**మొదటిపేజి తరువాయి**

ఫ్లెక్సీలు గుంటూరు పశ్చిమ నియోజకవర్గం లో. వెలిశాయి. అప్పట్లో గుంటూరు పశ్చిమ లో పెద్ద ఎత్తున చర్చ సాగింది. దీంతో తెదేపా, వైసీపీ మంత్రి విడదల రజనీపై సేమ్ టు సేమ్ బిసి అస్త్రాన్ని ప్రయోగించినట్లు చెబుతున్నారు.. ప్రస్తుతం చిలకలూరిపేట ఎమ్మెల్యేగా ఉన్న రజనీపై అక్కడ తీవ్ర వ్యతిరేకత ఉందన్న అంచనాల నేపథ్యంలో ఆమెను ఎలాగైనా అసెంబ్లీలో ఉండేలా చూడాలని జగన్ నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలోనే ఆమెను గుంటూరు వెస్ట్ సీటుకు మార్చారు. గుంటూరు వెస్ట్ ఇన్‌చార్జ్‌గా నియమితులైన ఆమె ప్రచారాన్ని స్పీడప్ చేసేశారు. వెస్ట్‌లో రజనీని ఓడించాలంటే ఎవరిని రంగంలోకి దింపాలా ? అని టీడీపీ అధిష్టానం గత నెల రోజులుగా సమాలోచనలు చేస్తోంది. చాలా పేర్లు, చాలా ఈక్వేషన్లు పరిశీలనకు వచ్చాయి. కాపులా, కమ్మలా, వైశ్యులా, బీసీలా ఇలా ఎవరిని రంగంలోకి దింపితే రజనీకి బలమైన ప్రత్యర్థి అవుతారో చాలా చర్చలు జరిగాయి. చివరకు రజనీపై సేమ్ టు సేమ్ అస్త్రం వాడుతున్నారని పార్టీలో చర్చ జరుగుతోంది. రజనీ బీసీ మహిళ కాగా.. ఆమె ఇప్పుడు చంద్రబాబు అదే బీసీ మహిళను రంగంలోకి దించారు.. ఆమె ఎవరో కాదు పిడుగురాళ్ల మాధవి. మాధవి బీసీల్లో రజక సామాజిక వర్గానికి చెందిన వారు. గుంటూరు వికాస్ హాస్పటల్స్ డైరెక్టర్‌గా ఉన్న మాధవి గతం నుంచి సేవా కార్యక్రమాల్లో యాక్టివ్‌గా ఉంటున్నారు. ఆమె ప్రత్యక్ష రాజకీయాల్లోకి ఎంట్రీ ఇవ్వడం ఇదే తొలిసారి. ఉమ్మడి గుంటూరు జిల్లాలో వైసీపీ ఏకంగా గుంటూరు వెస్ట్‌లో విడదల రజనీ, తాడికొండలో మాజీ హోం మంత్రి మేకతోటి సుచరిత, గుంటూరు తూర్పులో షేక్‌నూరి ఫాతిమాతో పాటు రేపోమాపో మంగళగిరి నుంచి మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల కుమార్తె శైలజ ను.

**రంగంలోకి దించబోతోంది.**

ఇలా వైసీపీ ఏకంగా నలుగురు మహిళలకు ఎమ్మెల్యే టిక్కెట్లు ఇవ్వగా%ా% టీడీపీ నుంచి ఉమ్మడి గుంటూరు జిల్లా మొత్తం మీద ఒక్క మహిళ కూడా లేరు. అటు ప్రకాశం జిల్లాలోనూ అదే పరిస్థితి ఉంది. ఈ క్రమంలోనే పిడుగురాళ్ల మాధవిని రజనీపై పోటీకి దింపితే మహిళా కోటాతో పాటు బీసీ కోటాలో బలమైన ఈక్వేషన్ అవుతుందని బాబు భావిస్తున్నారు. ఇదిలా ఉండగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు ఒకసారి ఈ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన వ్యక్తి గెలిచినా ఓడినా రెండోసారి పోటీ చేసే దాఖలాలు లేవు. మాధవి టీడీపీ క్యాండెట్‌గా ఫిక్స్ కావటంతో గుంటూరు వెస్ట్‌లో ఇద్దరు బీసీ మహిళల పోరు హోరాహోరీగా ఉండడం ఖాయం.

## ఈ గడ్డ పెమ్మసాని అడ్డా

**మొదటిపేజి తరువాయి**

ఆయన మాట్లాడుతూ చంద్రబాబు తర్వాత ఆయన చేసిన అభివృద్ధిని వైఎస్ఆర్ కొనసాగించారని, కానీ జగన్ మాత్రం 33 వేల ఎకరాలు రాజధాని నిమిత్తం ఇచ్చిన రైతులను వేధిస్తున్నారని పేర్కొన్నారు. ఓవైపు గుంటూరు తూర్పు ఎమ్మెల్యే గంజాయి సరఫరా చేయిస్తూ యువత భవితవ్యంతో ఆడుకుంటున్నారు అని, మరోవైపు తెనాలి ఎమ్మెల్యే నదీ జలాల్లోని ఇసుకను అడ్డగోలుగా అక్రమ రవాణా చేయిస్తున్నారని, ఇలా ప్రజా జీవితంతో ఆటలాడుకుంటున్న దుర్మార్గపు నాయకులకు ఎలా బుద్ధి చెప్పాలో ప్రజలే నిర్ణయించుకోవాలని ఆయన సూచనప్రాయంగా చెప్పారు. ఇసుక అక్రమ తవ్వకాల వల్ల భూగర్భ జలాలు అడుగంటి పోవడమే కాక భారీ వాహనాల ప్రయాణాల వల్ల రోడ్లన్నీ గుంతలు పడిపోయి వాహనదారులకు ప్రాణాపాయంగా మారుతున్నాయని తెలిపారు. నమస్కారానికి ప్రతి నమస్కారం సంస్కారం అని తాము నమ్ముతామే తప్ప, తమ జోలికొస్తే మాత్రం గాంధీ గిరి అంటూ చేతులు కట్టుకుని కూర్చోబోమని ఆయన ఈ సందర్భంగా కొందరు వైసీపీ నాయకులకు హెచ్చరిక జారీ చేశారు. తమకు, తమ పార్టీకి అండగా ఉన్న నాయకులు, కార్యకర్తల జోలికొస్తే ఊరుకోబోమని స్పష్టం చేశారు. అనంతరం టిడిపి జనసేన కూటమి తెనాలి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ తాను గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కొల్లిపర మండలం వ్యవసాయపరంగా ఎంతో వృద్ధి చెందిందని, తాగు, సాగు నీటి అవసరాల రీత్యా తాను ఎన్నో సౌకర్యాలు కల్పించాలని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అయితే ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతులకు పవన్ కళ్యాణ్ ఇటీవల చేసిన రూ. లక్ష సాయం అందించారని, ఆ జాబితాలో కొల్లిపర రైతులు ఉండడం చూసి తన గుండె తరుక్కుపోయింది అన్నారు. త్వరలో రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి ఏ ఒక్క ఓటు దారి మళ్లకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ రైతు సంఘ అధ్యక్షుడు వంగా సాంబి రెడ్డి తదితర టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు. పర్యటన వివరాలు. ఉదయం నందులపేటలోని స్థానిక కాళీ మాత దేవస్థానంలో దర్శనం చేసుకున్న డా. పెమ్మసాని చంద్రశేఖర్ అనంతరం స్థానిక కవిరాజా పార్కు రోడ్డు, లెనిన్ రోడ్డు, టీ ఎన్ సీ క్లబ్ రోడ్డు, యడ్లపాడు వెంకటరావు రోడ్డు, బీసీ కాలనీ, నరేంద్ర దేవ్ కాలనీ తదితర ప్రాంతాల్లో టీడీపీ - జనసేన కూటమి అభ్యర్థి నాదెండ్ల మనోహర్ తో కలిసి పర్యటించారు. పలుచోట్ల అంబేద్కర్, ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. సాయంత్రం అంగలకుదురు సెంటర్లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసిన పెమ్మసాని అనంతరం రోడ్డు షో లో పాల్గొన్నారు. అంగలకుదురు గ్రామ వీధుల్లో ప్రతి ఇంటికీ వెళ్లి అందరిని కలుసుకున్నారు. ఈ పర్యటనలో టిడిపి నాయకులు వీరవల్లి మురళి, గ్రామ ఉపసర్పంచ్ కనగాల నాగభూషణం, జడ్పిటిసి అన్నాబత్తుని జయలక్ష్మి పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుండే సేవ దృక్పథం ప్రతి విద్యార్థి నేర్చుకోవాలి



**పెడన, మేజర్ న్యూస్:** విద్యార్థి దశ నుంచి సేవా దృక్పథం అలవర్చుకోవాలని నందిగామ ప్రధానోపాధ్యాయుడు డి వెంక టా చలం తెలిపారు. ఈ మేరకు పట్టణ విజయా నందా డిగ్రీ కళాశాల ఎన్ఎస్-ఎస్ విద్యార్థు లు గురువారం నందిగామ, పెనుమల్లి గ్రామాల్లో సేవా శిబిరాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సేవ శిబిర కార్యక్రమము వారం రోజులు పాటు సాగుతుందని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు .పాఠశాల విద్యార్థులకు కెరీర్ గైడెన్స్, లక్ష్య నిర్ధారణ, నైతిక విలువల పై అవగాహన కల్పించాలని తెలిపారు. ఎన్ఎస్ఎస్ ఇంచార్జ్ కె.వి రమణ రావు మాట్లాడుతూ ఈ గ్రామాల్లో బాలలు, మహిళలకు విద్యా ,వైద్య రంగాల్లో ఉపయోగపడే పలు సర్వేలు చేపడతామని తెలిపారు . ఈ కార్యక్రమంలో డిగ్రీ ప్రిన్సిపల్ ఏ నాగమల్లేశ్వరరావు ఎన్ ఎస్ ఎస్-2 ఇంచార్జ్ అబ్దుల్ బషీర్, అధ్యాపకులు కే సుభాషిణి, చంద్రశేఖర్ ,పెనుమల్లి ప్రధానోపాధ్యాయులు జీవీ విజయ కుమారి పాల్గొన్నారు.

## తెనాలిలో జనసేన పార్టీ ఆవిర్భావ వేడుకలు



**తెనాలి,మేజర్ న్యూస్:** రాష్ట్రాలు విభజన అనంతరం తెలుగుజాతి కోసం ఆంధ్రప్రదేశ్ లో 11 ఏళ్ల క్రితం జనసేన పార్టీని పవన్ కళ్యాణ్ స్థాపించారని జనసేన పీఏసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.జనసేన పార్టీ 11వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెనాలిలోని పార్టీ కార్యాలయంలో పీఏసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. అనంతరం ఆయన పార్టీ జెండా ఎగురవేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రజల కోసమే జనసేన ఆవిర్భవించిందని రానున్న రోజుల్లో యువతకు ఉద్యోగ అవకాశాలు, మహిళలకు భద్రత, రక్షణ,రైతుకు సహాయం,రాష్ట్రానికి రావాల్సిన పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు వచ్చేలా తెదేపా, జనసేన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామన్నారు.పార్టీ అధినేతకు,జనసైనికులకు,వీరమహిళలకు ఆవిర్భావ శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రైతు సంఘాల డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలి.



కృత్తివెన్ను మార్చి 14 మేజర్ న్యూస్. రైతు సంఘాల డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆమోదించాలని కృష్ణాజిల్లా రైతు సంఘం కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. గురువారం కృత్తివెన్ను ప్రధాన సెంటర్లో రైతు సంఘాల ఆధ్వర్యంలో ధర్నా మరియు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఢిల్లీ రాంలీలా మైదానంలో జరిగే సంయుక్త కిసాన్ మోర్చా ట్రేడ్ యూనియన్ల బహిరంగ సభకు సంఘీభావంగా నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. రైతు సంఘాల డిమాండ్లను వెంటనే మోడీ ప్రభుత్వం అమలు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మాజేటి శ్రీనివాసరావు రైతు సంఘం నాయకులు లంకదాసుల అజయ్ ఘోష్, రైతు నాయకులు పాశం సూర్య చంద్ర రావు, నీలిపూడి రామారావు, అవని శ్రీనివాసరావు, గౌరిశెట్టి నారాయణరావు, వెంకటరత్నం పలువురు రైతులు, రైతు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉన్మాదుల్ని ఏరిపారేయాలి.

**మొవ్వ మేజర్ న్యూస్:** తెలుగుదేశం, జనసేన పార్టీ పార్టీల ఉన్మాదుల్ని సమాజం నుంచి ఏరి పారేయాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిరువోలు సుధాకర్ రావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం స్థానిక మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ తెనాలి పట్టణానికి చెందిన గీతాంజలి ని సోషల్ మీడియా ద్వారా సభ్య సమాజం సిగ్గుపడేలా అవమానపరిచి, ఆత్మహత్యకు కారకులైన తెలుగుదేశం, జనసేన పార్టీల సోషల్ మీడియా ఉన్మాదుల్ని కఠినంగా శిక్షించాలని



ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు లబ్ధి పొందిన గీతాంజలి రాజ్యాంగం కల్పించిన బావ స్వేచ్ఛను వ్యక్తపరిచిందని దానికి తట్టుకోలేని తెలుగుదేశం, జనసేన సోషల్ మీడియా ఉన్మాదులు గీతాంజలి పై సోషల్ మీడియాలో అవమానపరిచి ఆత్మహత్యకు పూరి కోల్పోయారని, ఆ ఉన్మాదులపై హత్య నేరం కింద కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించి రాష్ట్రంలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా సోషల్ మీడియాను కట్టడి చేసి మహిళలకు రక్షణ కల్పించాలని ప్రభుత్వానికి సుధాకర్ రావు విజ్ఞప్తి చేశారు.

# రెడ్డిగూడెంలో ఘనంగా జనసేన పార్టీ 11వ ఆవిర్భావ దినోత్సవం



మార్చ్ 14 జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రెడ్డిగూడెం మండల పార్టీ కార్యాలయం వద్ద మరియు రెడ్డిగూడెం ప్రధాన సెంటర్ వద్ద జనసేన పార్టీ మైలవరం నియోజకవర్గ ఇన్చార్జి అక్కల రామ్మోహన రావు(గాంధీ) చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ పార్టీ స్థాపించి 10సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఇన్ని సంవ్సరాలు గడిచినా ఎటువంటి మచ్చ లేని నాయకుడు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ డబ్బు లేని రాజకీయాలు చేయాలి అనే దృఢ సంకల్పంతో పార్టీ పెట్టి పార్టీని ఎంతో విలువలతో కూడిన రాజకీయాలను యువతలో ప్రభావితం చేసుకుంటూ రాజకీయాలు కేవలం వారసత్వ సంపద కాదు డా. బి.ఆర్ అంబేద్కర్ గారు రచించిన రాజ్యాంగంలో ప్రతి ఒక్క పోరుడుకి రాజకీయాలలో పోటీ చేసే హక్కు ఉందని చాటిచెప్పిన నాయకుడు పవన్ కళ్యాణ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రెడ్డిగూడెం జనసేన, టిడిపి పార్టీల మండల అధ్యక్షులు చాపలమడుగు కాంతారావు, ముప్పిడి నాగేశ్వరరెడ్డి జనసేన,టిడిపి నాయకులు,కలకొండ వీరవెంకటసత్యనారయణ (విజయబాబు), పాములపాటి సుందరరామిరెడ్డి, తోట క్రాంతిబాబు, బొమ్మినకోటి, కె.రామకృష్ణ, పడిశాల రమేష్,బి.చంటి ఎ.శేషగిరి, పి.కిరణ్ కుమార్ రెడ్డి,పి.రమేష్ బాబు, పి.బాలకృష్ణ,షేక్ సుభాని, కొండలరావు, బాలస్వామి, మరియు జనసైనికులు, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతు వ్యతిరేక చట్టాల దిష్టిబొమ్మ దహనం

ఎన్టీఆర్ జిల్లా, రెడ్డిగూడెం మండలం కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక చట్టాల దిష్టిబొమ్మను రైతు సంఘం ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ సందర్భంగా జరిగిన రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు యం. మాధవరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఢిల్లీలో రైతులు చేస్తున్న పోరాటానికి మద్దతుగా ఈ రోజు రైతు వ్యతిరేక చట్టాల దిష్టిబొమ్మను దగ్ధం చేశామని తెలిపారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు ఉయ్యూరు కృష్ణారెడ్డి, బాబు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొడవర్తి వెంకటేశ్వరరావు, అప్పిరెడ్డి, వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# సచివాలయం వద్ద పారిశుధ్య కార్మికుల ఆందోళన

**తుళ్లూరు మేజర్ న్యూస్:** సచివాలయంలో విధులు నిర్వర్తించే పారిశుధ్య కార్మికులు తమ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ సిఐటియు రాజధాని డివిజన్ కమిటి ఆధ్వర్యంలో గురువారం ఆందోళనకు దిగారు గురువారం.వెలగపూడిలోని సచివాలయంకు కూతవేటు దూరంలో కార్మికులు ఆందోళన చేపట్టారు.తమకు పని భద్రత కల్పించాలని,సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని,ఆఫ్కాస్ లో చేర్చుతామన్న హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు.ఆప్కాస్ లో చేరుస్తామంటూ గత 6 నెలలుగా ప్రభుత్వం మభ్యపెడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్కర్లను పెంచి పని భారం తగ్గించాలని కోరారు.నిరసన తెలిపిన ప్రతిసారి అధికారులు ఏదో ఒకటి చెప్పి మభ్యపెట్టి తరువాత పట్టించుకోవడం లేదని కార్మికులు ఆందోళన వ్యక్తం చేశారు. సిఐటియు నాయకులు ఎం రవి, ఎం భాగ్య రాజు,బి లక్ష్మణ్ కార్మికులకు మద్దతు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్నాయని అన్నారు.సచివాలయం లో పనిచేసే పారిశుధ్య కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని సి ఆర్ డి ఎ అధికారులు,ప్రభుత్వానికి అనేకసార్లు విన్నవించినా,వినతిపత్రాలు ఇచ్చినా ప్రయోజనం లేకుండా పోయిందని మండిపడ్డారు.ప్రభుత్వం,అధికారులు ఇప్పటికైనా స్పందించి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# పరిపాలన చేతకాదు... చెబితే వినరు..: మాజీ ఎమ్మెల్యే సౌమ్య



**నందిగామ, మార్చి 14, మేజర్ న్యూస్ :** పట్టణం లోని పాత బైపాస్ పెట్రోల్ బంక్ వద్ద నుంచి భారత టాకీస్ వరకు డివైడర్ నిర్మాణంలో జరిగిన అవకతవకలను, నాణ్యత లోపాలను పట్టణ తెదేపా కౌన్సిలర్లు,తెదేపా నేతల బృందంతో కలిసి భాజాప తెదేపా జనసేన పార్టీ నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి తంగిరాల సౌమ్య పరిశీలించారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ నందిగామ పాత బైపాస్, చిన్న మసీదు రోడ్డు, భారత టాకీస్ రోడ్డు నిత్యం రద్దీగా ఉండే ప్రాంతంఅవసరమైన చోట డివైడర్ కి కటింగ్ పెట్టారు. జనసంచారం, వాహనాల సంచారం ఎక్కువగా ఉండి తప్పనిసరిగా రోడ్డు క్రాస్ చేయాల్సిన అవసరమున్న చోట అడ్డంగా డివైడర్ కట్టారు.ప్రజా సమస్యలపై మేము ప్రశ్నిస్తే అభివృద్ధిని అడ్డుకున్నమంటారు. అప్పటికప్పుడే అఖిలపక్షాలు పెడతారు.వారి వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ప్రతిపక్ష నేతల మీద బురద జల్లుతారు.సర్కిల్స్ వద్ద డివైడర్ ను కట్ చేయాలి.. అధికార పార్టీ నేతలు చేసే అవగాహనరాహిత్య పనులకు వాహనదారులు,ప్రయాణికులు పాదాచరులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.తక్షణమే అధికారులు ప్రజాప్రతినిధులు దిగి రావాలి బాధ్యతాయుతమైన చర్యలు చేపట్టి ప్రజల ఇబ్బందులను పరిష్కరించాలి,భారత్ టాకీస్ రోడ్డు,చిన్న మసీదు రోడ్డ,ఓల్డ్ బైపాస్ రోడ్డ ప్రధానంగా ఈ మూడు రోడ్లు రామన్నపేట రోడ్డును క్రాస్ చేసే వద్ద తప్పనిసరిగా డివైడర్ ను అడ్డు తొలగించవలసిందిగా మరియు డివైడర్ నిర్మాణంలో నాణ్యత లోపాలపై క్వాలిటీ కంట్రోల్ అధికారులచే న్యాయ విచారణ జరపాలిడిమాండ్ చేస్తున్నాము.లేని పక్షంలో త్వరలోనే ప్రజా ప్రభుత్వం మా ప్రభుత్వం ఏర్పాటు కాగానే వారికి అనుకూలంగా వారి ఆమోద యోగ్యంతో ఈ పనులను పూర్తి చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మన పాలన లోనే అభివృద్ధి సంక్షేమం : ఎమ్మెల్యే జగన్ మోహన్ రావు

**నందిగామ, మార్చి 14, మేజర్ న్యూస్:** మండలంలోని కేతవీరునిపాడు గ్రామంలో రూ.80 లక్షలతో చేపట్టనున్న జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా ఇంటింటికి తాగునీటి కుళాయి ఏర్పాటు పనులకు శంకుస్థాపన ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు చేశారు.కేతవీరునిపాడు - అంబారుపేట డొంక రోడ్ లో మండల పరిషత్ నిధులు రూ.4 లక్షలతో చేపట్టనున్న కల్వర్టు నిర్మాణ పనులకు శంకుస్థాపన,కేతవీరుని పాడు గ్రామంలో మండల పరిషత్ నిధులు రూ.10 లక్షల అంచనా వ్యయంతో హిందూ స్మశాన వాటిక ప్రహరీ గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కేతవీరునిపాడు గ్రామంలో మండల పరిషత్ నిధులు రూ.5 లక్షలతో చేపట్టనున్న కల్వర్టు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.గత ఐదేళ్ల తెలుగుదేశం పాలనకు.. ఈ 5 ఏళ్ళ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాలనకు.. తేడాను ప్రజలు గమనించాలి.క్షేత్రస్థాయిలో ప్రతి గ్రామంలో పర్యటించి ప్రజల



కష్టాలు తెలుసుకున్నాం, ప్రజలు తమ దృష్టికి తీసుకు వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నాం అన్నారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్న దుబాయ్ కరిముల్లా



**నందిగామ, మార్చి 14, మేజర్ న్యూస్:** సేవ చేయాలనే దృక్పథంతో ముందుకు వెళ్తున్నా ముస్లిం మైనార్టీ అధ్యక్షులు దుబాయ్ కరిముల్లా మరోసారి తన మానవత్వాన్ని చాటారు.పరిటాల గ్రామానికి చెందిన నాగుల్ షరీఫ్ అనే వ్యక్తి బ్రెయిన్ ఫీవర్ తో బాధపడుతుండగా విషయం తెలుసుకున్న దుబాయ్ కరిముల్లా వారి నివాసానికి వెళ్లి ఆర్థిక సహాయాన్ని అందించారు.పరిటాల గ్రామంలోని పెద్ద మసీదుకు రంజాన్ మాసం సందర్భంగా మసీదు మరమ్మతులకు, ఆధునికరణ పనులకు తన సొంత నిధులతో విరాళాన్ని దుబాయ్ కరిముల్లా అందజేశారు.ఈ సందర్భంగా దుబాయ్ కరీముల్లాకి పరిటాల గ్రామ ముస్లిం మైనారిటీలు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నాగుల్ షరీఫ్ కుటుంబ సభ్యులు కూడా దుబాయ్ కరిముల్లా గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కష్టాల్లో ఉన్న వారికి తన వంతుగా సహాయం అందించాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ని స్ఫూర్తిగా తీసుకొని సేవ చేయాలనే దృక్పథంతో పనిచేస్తున్నానని దుబాయ్ కరిముల్లాతెలిపారు.ఈ కార్యక్రమాల్లో పరిటాల గ్రామ పెద్దలు చింతా రవీంద్ర, మార్త శ్రీనివాస్, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముస్లిం మైనారిటీలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే జగనన్న పాలన: ఎమ్మెల్యే మొండితోక

కంచికచర్ల మార్చి 14 మేజర్ న్యూస్ ప్రజా సంక్షేమమే జగనన్న పాలనని నందిగామ శాసనసభ్యులు మొండితోక జగన్ మోహన్ రావు అన్నారు. గురువారం గడపగడపకు మన ప్రభుత్వం స్థానిక సచివాలయం 3 పరిధిలో నిర్వహించారు. ఉదయం ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను కలిశారు. ప్రభుత్వం నుండి సంక్షేమ ఫలాలు అందినది లేనిది అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న పాలనలో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రాజకీయాలకు, కుల, మతాలకు అతీతంగా పథకాలు అందుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం నియమించిన వాలంటీర్లే ప్రతి ఇంటికి వెళ్లి అర్హులను గుర్తించి పథకాలకు ఎంపిక చేస్తున్నారన్నారు. జగనన్న నేరుగా బటన్ నొక్కి మహిళల బ్యాంకు ఖాతాల్లోనే సంక్షేమ పథకాల డబ్బులు జమ చేస్తున్నారని చెప్పారు. కానీ తెలుగుదేశం పార్టీ పాలనలో సంక్షేమ పథకాలు కావాలంటే టిడిపి నాయకుల ఇళ్ల చుట్టూ చెప్పులు అరిగేలా, నెలల పాటు తిరగాల్సి వచ్చేదని, వారి ఇళ్ల ముందు, కార్యాలయాల దగ్గర పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఉండేదని గుర్తు చేశారు. జన్మభూమి కమిటీల లంచాలు, దోపిడీల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదని ఎద్దేవా చేశారు. ఏదైనా పథకానికి అర్హత పొందాలంటే ముందుగా జన్మభూమి కమిటీల సభ్యులైన తెలుగుదేశం పార్టీ వారికి లంచాలు ఇవ్వనిదే పని చేసేవారు కాదని



దుయ్యబట్టారు .ఆ విధానానికి ముఖ్యమంత్రి జగన్ స్వస్తిపలికి వాలంటీర్లను నియమించారన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఏదైతే మాట ఇచ్చారో ఆ మాటకు కట్టుబడి సాహసోపేత నిర్ణయాలతో పాలన సాగిస్తున్నారని తెలియజేశారు. జగనన్న పాలనకు, హామీల అమలకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని కొనియాడారు. ఏ ప్రభుత్వ పరిపాలన బాగుందో ప్రజలు ఆలోచించుకోవాలని, మంచి చేసే వారికే మద్దతు ఇవ్వాలని ఎమ్మెల్యే ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.



# పనిచేసేవారినే ఆదరించండి

- వైసీపీ ప్రభుత్వ హయాంలో మాట్లం గ్రామానికి సుమారు మూడు కోట్లు అభివృద్ధి నిధులు.
- వైసిపి ఇన్చార్జ్ ఉప్పాల రాము.

**కృత్తివెన్ను మార్చి 14 మేజర్ న్యూస్.** ప్రజల కోసం పనిచేసేవారని ఆదరించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పెడన ఇంచార్జ్ ఉప్పాల రాము, కోరారు. గురువారం మాట్లం పంచాయతీ పరిధిలో సొసైటీ బ్యాంకు ప్రారంభోత్సవంలో కృష్ణాజిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పాల హారిక తో కలసి రాము పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి సమస్య తీర్చేందుకు తక్షణమే రూ.20 లక్షల నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు. కొత్తగా లక్ష లీటర్ల సంపును నిర్మించి సీతనపల్లి మెగా రక్షిత మంచినీటి పథకం నుండి సంపులోకి వాటర్ ని తీసుకువచ్చి అక్కడినుండి పైపుల ద్వారా ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా వేసవి కాలంలో నీటి కొరత రాకుండా సుమారు 500 అడుగులు బోర్వెల్ వేయించేందుకు నిధులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. పంచాయతీ పరిధిలో రూ. 40 లక్షలతో 8 సీసీ రోడ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. గురువారం సుమారు రూ. 19 లక్షలతో నూతనంగా నిర్మించిన సొసైటీ బ్యాంకు భవనాన్ని ప్రారంభించారు. అంతేకాకుండా నూతనంగా రూ 40 లక్షలతో సచివాలయ భవనం, మరో రూ. 30 లక్షలతో రైతు భరోసా కేంద్రం నిర్మించడం జరిగిందని ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. 216 జాతీయ రహదారి నుండి మాట్లం గ్రామంలోకి సుమారు కోటి 30 లక్షలతో ప్రధాన రహదారి నిర్మాణం కూడా ప్రస్తుత ప్రభుత్వం హయాంలోనే మంత్రి జోగి రమేష్ ఆధ్వర్యంలో నిర్మించడం జరిగిందని తెలిపారు. మాట్లం పంచాయతీ పరిధిలోనే వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత అభివృద్ధి పనులకు మాత్రమే సుమారు మూడు కోట్ల రూపాయలు వెచ్చించటం జరిగిందని వివరించారు. అభివృద్ధికి ఇంత ఖర్చు చేస్తే ఇక సంక్షేమానికి సంబంధించి ఈ గ్రామానికి ఎంత ఖర్చు చేశారు ప్రతి ఒక్కరు ఆలోచన చేయాలని కోరారు. అనంతరం కొమాళ్ళపూడి పంచాయతీలో పలువురుని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూనసాని గరుడ ప్రసాద్, జడ్పిటిసి మైల రత్నకుమారి, మార్కెట్ యార్డ్ చైర్మన్ కొల్లాటి గంగాధర్, ఆర్టీసీ రీజినల్ చైర్మన్ పిన్నింటి మహేష్, వైస్ ఎంపీపీ రేవు సత్యనారాయణ, సొసైటీ బ్యాంక్ ప్రెసిడెంట్ టి శ్రీనివాస్, పార్టీ మండల కన్వీనర్ వైదని వెంకటరాజు, సచివాలయాల కన్వీనర్ కొక్కిలిగడ్డ బాపూజీ, స్కిల్ డెవలప్మెంట్ డైరెక్టర్ జెల్లా భూపతి, మండల ఎస్సీ సెల్ కన్వీనర్ పాలపర్తి జాన్ రత్నం, నాయకులు తిరుమని ఏడుకొండలు, జన్యావుల ఝాన్సీ, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సేవకులు ప్రభువు కొరకు పరుగెత్తాలి: తేజస్ కుమార్



**నందిగామ మార్చి 14 మేజర్ న్యూస్:** స్థానిక పాత బైపాస్ రోడ్ లోని షాలేము ప్రార్ధనా మందిరం నందు ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు హానోకు అధ్యక్షతన నందిగామ మండల నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ సర్వసభ్య సమావేశం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎన్సిసి రాష్ట్ర ఐటీ డైరెక్టర్ తేజస్ కుమార్ మాట్లాడుతూ ఈ రోజులలో సేవకులందరూ రాజకీయాల వైపు కానీ,ధనం వైపు గాని మరే ఇతర ప్రలోభాలు వైపు గాని చూడక ప్రభువు కొరకు పరిగెత్తాలని సూచించారు. అనంతరం దైవ సేవకులు అందరూ తేజస్కుమార్ ను పుష్పగుచ్చాలు అందజేసి సత్కరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జార్జి ముల్లర్ ,రాష్ట్ర కార్యదర్శి పాల్ శంకర రెడ్డి, రాంబాబు, మండల అధ్యక్షులు జకరయ్య, మధుబాబు, జయరాజు, విజయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అంబటికి ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్



**విజయవాడ రూరల్, మేజర్ న్యూస్:** మండల పరిధి గొల్లపూడి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ ప్రముఖ నాయకులు అంబటి వెంకట్రావు ఇటీవల మృతి చెందారు.గొల్లపూడిలో గురువారం ఆయన సంస్మరణ కార్యక్రమంలో మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే వసంత ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్ధించారు.ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా కామ్రేడ్ మార్క్స్ 141 వర్ధంతి వేడుకలు




**పెదకాకాని మేజర్ న్యూస్:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో కామ్రేడ్ మార్క్స్ 141 వ వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళు లర్పించారు ఈ సందర్భంగా పొన్నూరు నియోజకవర్గ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ మాట్లాడుతూ ఆనాడు రష్యాలో జారు రాజుల దాష్టికాలను ఎదిరించి పోరాడుతూ పెట్టుబడి గ్రంథం రచించిన మహా ఘనుడు కామ్రేడ్ మార్క్స్ అన్నారు ఆయన వ్రాసిన గ్రంథం ప్రపంచ దేశాలు ఇప్పుడు ఆమోదాయోగ్యమని చెబుతూ ఉన్నారన్నారు వారి బాటలో నడిచిన కామ్రేడ్ లెనిన్ రష్యా జారు రాజులను గద్దె దింపి రష్యాకు స్వాతంత్ర సిద్ధింప చేసేంతవరకు పోరాటం కొనసాగించి మార్క్స్ సిద్ధాంతాలను కొనిగిపుచ్చుకొని పోరాట యోధుడిగా ప్రపంచ దేశాలకు మార్క్సిజాన్ని వ్యాపించిన వ్యాపింప చేసిన ఘనత దక్కించుకున్నారన్నారు రష్యా విప్లవాన్ని అందిపుచ్చుకున్న భారత కమ్యూనిస్టు ఉద్యమ నేతలు భారతదేశంలో ఏఐటీయూసీ కార్మిక సంఘాలను ఏర్పాటు చేసి కార్మికులందరినీ స్వాతంత్ర పోరాటంలో పాల్గొనే విధంగా చేసి కార్మిక లోకానికి 44 కార్మిక చట్టాలను తెచ్చి పెట్టిన ఘనత ఏఐటీయూసీ దక్కుతుందన్నారు స్వాతంత్ర అనంతరం ఇప్పటి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 44 చట్టాలను నాలుగు కోడులు మార్చి కార్మికులకు అన్యాయం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సమాఖ్య కార్యదర్శి రెంటాల కుమారి అగ్రిగోల్డ్ బాధితుల సంఘం కార్యదర్శి కేతినేని అగస్టిన్ విజయలక్ష్మి గంగాదేవి రెంటాల మోజేష్ బాబు దానబోయిన రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# మంగళగిరి కార్యాలయంలో జనసేన పార్టీ 11వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



మంగళగిరి మేజర్ న్యూస్ : జనసేన పార్టీ 11వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మంగళగిరి నియోజకవర్గ కార్యాలయంలో గురువారం పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం పార్టీ నాయకుల సమక్షంలో కేక్ కట్ చేయడం జరిగింది. అనంతరం చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ జనసేన పార్టీ 11వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మంగళ గిరి నియోజకవర్గ ప్రజలకు కార్యకర్తలకు అభిమానులకు అభినందనలు తెలియజేశారు. జనసైనికులు ఏకమై రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టేసిన జగన్ ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. రాక్షస పాలన విముక్తి కోసం ప్రజల క్షేమమే ముఖ్యమని ఉమ్మడిగా ఏకమైన జనసేన టిడిపి బిజెపి అభ్యర్థులను గెలిపించు కోవాలని కోరారు. ఓర్పు క్రమశిక్షణ నీతి నిజా యితీ ఓర్పు ఉన్నతమైన ఆశయాలు కలిగిన వ్యక్తి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అని కొనియాడారు. ప్రజల సంక్షేమం రాష్ట్రం అభివృద్ధి కోసం పోరాడుతున్న పవన్ కళ్యాణ్ ఆశయ సాధనలో జనసైనికులు వీర మహిళలు ఏకమవ్వాలని పిలుపునిచ్చారు. జనసేన టిడిపి బిజెపి ఉమ్మడి అభ్యర్థులను గెలిపించుకొని ఈ సైకో జగన్ ప్రభుత్వాన్ని పారద్రోలాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు, గుంటూరు జిల్లా నాయకులు, మంగళగిరి నియోజకవర్గ నాయకులు, మండల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, వీర మహిళలు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు కార్మిక ప్రదర్శనకు సంఘీభావం తెలిపిన దుగ్గిరాల మండల వ్యవసాయ కార్మిక సంఘం

దుగ్గిరాల, మేజర్ న్యూస్ : వ్యవసాయాన్ని కాపాడాలని రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరుతూ ఢిల్లీలో జరిగే రైతు కార్మిక ప్రదర్శనకు సంఘీభావం తెలియజేస్తూ దుగ్గిరాల మండల కేంద్రంలో రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గురువారం నిరసన ప్రదర్శన జరిగింది .ఈ ఈ ప్రదర్శనకు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం గుంటూరు జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయం సంక్షోభంలో పడిందని రైతు కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధరలు లేక నష్టాలు వచ్చి ,అప్పులు పాలు. అవుతున్నారని అన్నారు. ఈ అప్పుల బాధ తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అప్పారావు అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ రైతులు నిర్వహించిన పోరాటానికి దిగివచ్చి రైతులు పండించిన పంట.లకు పార్లమెంట్లో చట్టం తీసుకొస్తానని హామీ ఇచ్చి మోసం చేశారని తెలిపారు .నేడు బిజెపి ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తుల.కు



కట్టబెట్టే దానికోసం కుట్రలు చేస్తుందని విమర్శించారు .అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్. ల ను తీసుకువచ్చి కార్మికులకు తీవ్రమైన అన్యాయం చేసిందన్నారు .వ్యవసాయ కార్మికులకు ఉపయోగకరంగా ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు బిజెపి ప్రభుత్వం కుట్రలు చేస్తుందని అప్పారావు తెలిపారు .వ్యవసాయ రంగంలో అనేక మార్పులు వచ్చిన ఫలితంగా వ్యవసాయంలో పని దినాలు తగ్గి పనులు లేక కూలీలు సుదూర ప్రాంతాలకు తరలిపోతున్నారని వీరిని అరికట్టేందుకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి సంవత్సరానికి 200 రోజులు పని కల్పించి రోజుకి 600 రూపాయలు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు .కార్మికులకు రైతులకు వ్యవసాయ కార్మికులకు పేదలకు నష్టం కలిగించే విధానాలను అమలు చేస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని బిజెపికి మద్దతు ఇచ్చే పార్టీలను రాబోయే ఎన్నికల్లో ఓడించాలని అప్పారావు కోరారు .ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జెట్టి బాలరాజు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎం .శివసామిరెడ్డి ,దుగ్గిరాల మండల రైతు సంఘం కార్యదర్శి వై. బ్రహ్మేశ్వర రావు కౌలు రైతు సంఘం దుగ్గిరాల మండలం అధ్యక్షులు భీమవరపు అమ్మిరెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బి. సుబ్బారావు ,పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

# కిక్ బాక్సింగ్ క్రీడాకారుడు యాసం కోటి నాగ బాబుకు ప్రభుత్వం తోడ్పాటు అందించాలి



గుంటూరు, మేజర్ న్యూస్ : జిల్లా డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు మార్చి 14 గత నెలలో 3 వ వాకో ఇండియా ఓపెన్ ఇంటర్నేషనల్ కిక్ బాక్సింగ్ టోర్నమెంట్ వారి ఆధ్వర్యంలో ఢిల్లీలో నిర్వహించిన కిక్ బాక్సింగ్ పోటీలలో 23 దేశాలు పాల్గొని పోటీ చేయగా ఇండియా ఆంధ్రప్రదేశ్ గుంటూరు జిల్లా, రేపల్లె మండలం, కారుమూరి స్వగ్రామం కి చెందిన యాసం కోటి నాగ బాబు ఇండియా తరుపున పాల్గొని అత్యంత ప్రతిభ కనపరిచి 3వ స్థానం సాధించటం గుంటూరు జిల్లా కే గర్వకారణం అని జిల్లా డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం స్థానిక బి అర్ స్టేడియం లో యాసం కోటి నాగ బాబు సత్కారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఇటీవల ఢిల్లీలో జరిగిన వాకో ఓపెన్ ఇంటర్నేషనల్ కిక్ బాక్సింగ్లో కిక్ బాక్సింగ్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో ఇండియా తరుపున పాల్గొని పోటీ చేసి యాసం కోటి నాగ బాబు కాంస్య పతకం సాధించారు అని ఇది దేశానికే గర్వకారణం అని కిక్ బాక్సింగ్ ఒక మార్షల్ క్రీడ, దీనికి ఫిట్నెస్ చాలా ముఖ్యం అన్నారు. ఈ క్రీడను క్రీడాకారులు ఎంచుకొని అని ఇది చాలా ప్రమాదకరమైన క్రీడ అని దీనిలో ఫిట్నెస్ కొరకు చాలా ఖర్చు అవుతుంది కాని అతి సామాన్య కుటుంబం నుండి వచ్చిన యసం నాగబాబు కష్టపడి ఈరోజు దేశం గర్వించే విధంగా పతకం సాధించటం శుభ పరిణామం ఇటువంటి అత్యంత ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ప్రోత్సహించవలసిన బాధ్యత కూడా స్పాన్సర్లపై ఉంది అని దేశానికి మంచి పేరు తీసుకొచ్చిన నేషనల్ నాగబాబుకు సహకారం అందించేందుకు దాతలు సంస్థలు కంపెనీలు ముందుకు రావాలని కోరారు. త్వరలో వియత్నాంలో జరిగే ఏషియన్ ఛాంపియన్షిప్లో నాగబాబు ఆడబోతున్నాడు అంతర్జాతీయ స్థాయిలో కూడ గుంటూరుకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాక్షించారు. అతనికి ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందించేలా కృషి చేస్తాను అన్నారు. తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా కోచ్ పవన్ కుమార్ పర్యవేక్షణలో పట్టుదలతో ఈ స్థాయికి ఎదిగినట్లు తెలిపారు. దేశానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చేందుకు నాగబాబుకు సహకరించాల ని కోరారు. యాసం నాగబాబు మాట్లాడుతూ నాకు ఇప్పటి వరకు ఇంత స్థాయి కి వెళ్లడనికి ఆర్థికంగా సపోర్ట్ చేసిన ఉగ్గిరాల సీతారామయ్యకి కృతజ్ఞతలు తెలియజేస్తూ అయన ప్రోత్సహం తోనే ఇంత స్థాయికి వెళ్లానని అన్నారు.భవిష్యత్తులో ఇంటర్నేషనల్, ఆసియా క్రీడలు ఆడేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రోత్సహం, సహాయ సహకారాలు నాకు ఎప్పుడు ఉండాలని ఆర్థికంగా నాకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సహకారం అందిస్తే రానున్న రోజులలో ఇంకా మంచి మంచి పతకలు సాధిస్తాను అని ఇంతటి కీర్తి సాధించేందుకు నాకు సహకరించిన నా తల్లిదండ్రులకు రుణపడి ఉంటానని అన్నారు.

# భవాని పీఠం ఆధ్వర్యంలో శ్రీకంఠ జయంతి



తాడికొండ, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన తాడికొండలోని శివాలయం వీధి నందు గల తాడికొండ భవాని పీఠం వారి తాడికొండ శివారు బడే పురం కొండ దిగువన గల భవాని క్షేత్రం నందు గల కొల్లిపర వెంకటసుబ్బమ్మ కళావేదిక పై ఆంధ్రరాష్ట్ర ఆదిశైవ(అర్చక) సంఘం వారిచే గురువారం శ్రీకంఠ జయంతి జరిగింది.ఈ సందర్భంగా విశేషమైన కార్యక్రమాలు జరిగాయి.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కె.ఎన్.కె శర్మ,మహిళా ప్రతినిధి శ్రీమతి శర్వాణి, పుర ప్రముఖులు శ్రీ రమణ రావు శర్మ, బాలాజీ శర్మ,శ్రీమతి సుగుణ శర్మ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కె.ఎన్.కె శర్మ మాట్లాడుతూ శ్రీకంఠ శివాచార్య వారి విశిష్టతను తెలియజేశారు.చివరిగా అన్నప్రసాద వితరణ జరిగింది.

# హలో కిడ్నీ యాప్ ఆవిష్కరణ




మంగళగిరి మేజర్ న్యూస్ : మంగళగిరి గణపతి నగర్లోని ఇందిరా నగర్ డాక్టర్ వైఎస్ఆర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లో గురువారం వరల్డ్ కిడ్నీ డేని పురస్కరించుకొని నేషనల్ అర్బన్ హెల్త్ మిషన్ తో కలిసి ప్రముఖ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ సిహెచ్ రామకృష్ణ రూపొందించిన హలో కిడ్నీ యాప్ ను ఆవిష్కరించారు. ముఖ్య అతిథులుగా నేషనల్ అర్బన్ హెల్త్ మిషన్ స్టేట్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ కె విజయలక్ష్మి, ఎన్సీడీ స్టేట్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ కే శ్యామల, డీఎంహెచ్ఓ కే విజయలక్ష్మి హాజరై యాప్ ను ఆవిష్కరించారు. అనంతరం ఎన్యూహెచ్ఎం స్టేట్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ బీపీ, షుగర్ వ్యాధులతో బాధపడే రోగులు కిడ్నీ వ్యాధి బారిన పడకుండా అరికట్టడానికి హలో కిడ్నీ యాప్ ఉపయోగపడుతుందన్నారు. నేషనల్ హెల్త్ మిషన్ తో అనుసంధానమై ప్రముఖ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ రామకృష్ణ పైలట్ ప్రాజెక్టుగా హలో కిడ్నీ యాప్ ను లాంచ్ చేయడం జరిగిందన్నారు. ఈ యాప్ ద్వారా బీపీ, షుగర్ రోగులలో ఐదు సంవత్సరాల ముందే కిడ్నీ వ్యాధి డయాలసిస్ కి వెళ్ళకుండా ప్రమాదాన్ని గుర్తించడం జరుగుతుందన్నారు. యాప్ ద్వారా ప్రమాదాన్ని గుర్తించిన తర్వాత యాప్ లోనే ఏ మందులు వాడాలో చూపిస్తుందన్నారు. బీపీ, షుగర్ రోగులను కిడ్నీ బారిన పడి డయాలసిస్ దాకా వెళ్లకుండా ముందే గుర్తించడం వల్ల జీవన ప్రమాణాలను పెంచగలుగుతామన్నారు. డయాలసిస్ లో లాస్ట్ స్టేజికి వెళ్ళకుండా ఈ యాప్ లో ముందుగానే గుర్తిస్తామని చెబుతున్నారన్నారు. ఎన్సీడీ స్టేట్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ కే శ్యామల మాట్లాడుతూ వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ 2025 సంవత్సరానికి బీపీ, షుగర్ సంబంధించి 70 మిలియన్ల రోగులను ఆన్ ట్రీట్మెంట్లో ఉంచాలని టార్గెట్ పెట్టిందన్నారు. దేశంలో ప్రతి 100 మందిలో 20 మంది సుగర్ వ్యాధిగ్రస్తులు, 27 మంది బీపీ వ్యాధిగ్రస్తులు ఉన్నారన్నారు. బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులు ప్రతి ఒక్కరు కిడ్నీ టెస్టులు చేయించుకోవాలన్నారు. ఈ యాప్ ద్వారా కిడ్నీ పేషెంట్లు డయాలసిస్ కు వెళ్లే శాతాన్ని తగ్గించవచ్చన్నారు.డీఎంహెచ్ఓ డాక్టర్ కె విజయలక్ష్మి మాట్లాడుతూ సీకేడీ పైలెట్ ప్రాజెక్టును దేశంలో మొదటిసారిగా జిల్లాలోని మంగళగిరి ఇందిరా నగర్ యూపిహెచ్సి లో ఆవిష్కరించడం గర్వంగా ఉందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్సీడీ కన్సల్టెంట్ డాక్టర్ కె రాజ్ కుమార్, ఎన్నారై నెఫ్రాలజీ హెచ్ఓడీ డాక్టర్ కె వరప్రసాద్, హలో కిడ్నీ ఏఐ డైరెక్టర్ మద్దినేని రవి, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పీ అనూష తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక ఎన్నికలకు ప్రజలు సహకరించాలి



దుగ్గిరాల, మేజర్ న్యూస్ : రానున్న అసెంబ్లీ ఎన్నికలకు దుగ్గిరాల మండలంలోని గ్రామాల్లో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు ప్రజలంతా సహకరించాలని దుగ్గిరాల ఎస్సై బి. మహేంద్ర . అన్నారు .గురువారం మండలంలోని వీర్లపాలెం గొడవర్రు, పెద్ద కొండూరు గ్రామాల్లో సిఐ ఎస్ఎఫ్ సాయుధ బలగాలతో కవాతు నిర్వహించారు .ఈ సందర్భంగా ఎస్సై బి .మహేంద్ర మాట్లాడుతూ జిల్లా ఎస్పీ తుషార్ డూ డీ ఆదేశాల మేరకు సమస్యాత్మక ప్రాంతాల్లో పోలీస్ కవాతు నిర్వహించడం జరుగుతుందని ,అందులో భాగంగానే మండలంలోని గొడవర్రు వీర్లపాలెం పెద్ద కొండూరు, గ్రామాల్లో పోలీస్ కవాతు నిర్వహించడం జరిగిందన్నారు సమస్యాత్మక. ప్రాంతాల్లో భద్రత దళాల సహారా ఉంటుందని , ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా ప్రజలు రాజకీయ పార్టీలు సహకరించాలని ఎస్సై బి .మహేంద్ర కోరారు. ఈ కార్యక్రమంలో సిఐఎస్ఎఫ్ సాయుధ పోలీస్ బలగాలతో పాటు ఏఎస్ఐ సత్తార్ ,కృష్ణ ,గోపి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా ప్రసన్న ఆంజనేయ స్వామి కళ్యాణం




గుంటూరు ( సాంస్కృతికం ) మేజర్ న్యూస్ : స్థానిక మారుతి నగర్ శ్రీ మారుతీ దేవాలయ 38వ బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడో రోజు గురువారం శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి కళ్యాణం వైభవంగా జరిగింది. మూల విరాట్ కు మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, లక్ష నాగవల్లి దళార్చన, అలంకరణ జరిగాయి. గోపూజ, సువాసిని పూజ, కుమారి పూజ, రుద్ర హెూమం జరిగాయి. వేద పండితుల ఆధ్వర్యంలో శ్రీ సువర్చల సమేత ఆంజనేయస్వామి ఉత్సవ మూర్తులకు దంపతులచే సామూహిక కళ్యాణం నిర్వహించారు. టీ టీ టీ ఆధ్వర్యంలో భక్తి సంగీత వి భావరి జరిగింది. కార్యక్రమాలను కార్యదర్శి తంగిరాల శ్రీనివాస్ పర్యవేక్షించారు.

# దళితుల పట్ల వివక్షత తగదు



గుంటూరు, మేజర్ న్యూస్: నగరం లో స్పష్టం చేసిన ఆంధ్ర ఎమ్మార్పీ ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కాల్వ రవి గత కొద్దిరోజులు క్రితం భారత కరెన్సీ పై భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని ముద్రించాలని కోరుతూ పలువురు ప్రజాప్రతిని ధులను కలుస్తున్న తరుణంలో నగరంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామంత్రి విడదల రజిని ను కలిసిన నేపథ్యంలో ఆమె తమను చాలా చులకనగా చూడడం మాట్లాడడం, జరిగిందని ఆంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, మరియు అంబేద్కర్ ఆశయ సాధన సమితి జాతీయ అధ్యక్షులు కాల్వ రవి ఆరోపించారు. గురువారం నగరంలోని ఓ హెూటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దళితుల అభివృద్ధి, సంక్షేమానికి ఎంతో కృషి చేస్తున్న సందర్భంలో ఆయన మంత్రివర్గం లో దళిత వ్యతిరేకి మంత్రి రజిని ఉండడం బాధాకరమన్నారు.. రానున్న ఎన్నికల్లో గుంటూరు పశ్చిమ నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న ఆమెను కచ్చితంగా ఓడించి తీరుతామని ఆయన స్పష్టం చేశారు.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రజిని కి సీటు ఇవ్వద్దని విజ్ఞప్తి చేశారు.

# గుంటూరు తూర్పుని అభివృద్ధి చేస్తాం - మొహమ్మద్ నసీర్



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తనపై ఉంచిన నమ్మకానికి గుంటూరు తూర్పు నజీర్ గురువారం కృతజ్ఞతలు తెలిపారు. గుంటూరు తూర్పు నియోజకవర్గం అభ్యర్థి గా ప్రకటించడం గుంటూరు తూర్పు నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తానని నియోజకవర్గంలోని ప్రతి సమస్య పట్ల అవగాహన ఉందని వాటి పరిష్కారానికి కృషిచేయడానికి గుంటూరు తూర్పు ప్రజలందరూ నన్ను ఆశీర్వదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అలాగే ముఖ్యంగా గుంటూరు తూర్పు నియోజకవర్గ కార్యకర్తలందరికి శిరస్సు వంచి నమస్కారాలు తెలియజేస్తున్నానని ప్రతి ఒక్క కార్యకర్తకి కృతజ్ఞతలు తెలుపుకుంటూ ప్రతి ఒక్కరం రాబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని తెలియజేశారు

# స్వర్ణ కారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కర్రి వేణుమాధవ్ డిమాండ్

మంగళగిరి టౌన్.మేజర్ న్యూస్ : పారేపల్లి మహేష్ చేపట్టిన దీక్షకు రాష్ట్ర స్వర్ణకార సంక్షేమ సంఘం అధ్యక్షులు కర్రీ వేణుమాధవ్ డిమాండ్ చేశారు. వైసిపి ప్రభుత్వం స్వర్ణకారుల సంక్షేమం కోసం ఒక ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్వర్ణకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కర్రి వేణుమాధవ్ డిమాండ్ చేశారు. గుంటూరు జిల్లా స్వర్ణకార సంక్షేమ సంఘం అధ్యక్షులు పారేపల్లి మహేష్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని చేస్తున్న రిలే నిరాహార దీక్షకు వేణుమాధవ్ గురువారం సంపూర్ణ సంఘీభావం వ్యక్తం చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ స్వర్ణకా రులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడుతామని హెచ్చ రించారు. ఎన్నికల కోడ్ వచ్చే లోపు మాకు స్వర్ణకా రుల సంక్షేమ సంఘం కార్పొరేషన్ ఏర్పాటు చేయా లని కోరారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎనిమిది లక్షల మంది స్వర్ణకారులు ఆమరణ నిరా హార దీక్షలు ప్రారంభిస్తామని, మా ఓటుతో రాష్ట్ర



ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరిం చారు. గత నాలుగు రోజుల నుంచి చేస్తున్న దీక్షలకు ప్రభుత్వం నుంచి ఇంతవరకు సానుకూల స్పందన రాలేదని, ఇకనైనా స్పందించకపోతే ఈ ఉద్యమం తీవ్ర రూపం దాలుస్తుందని పారేపల్లి మహేష్ వైసీపీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన చేనేత విభాగమ రాష్ట్ర అధ్యక్షులు నియోజకవర్గ ఇన్చార్జి చిల్లపల్లి శ్రీనివాసరావు, జనసేన ఎన్ టి యం సి మైనార్టీ సెల్ అధ్యక్షులు సుభాని, కృష్ణాజిల్లా స్వర్ణకార సంఘం ప్రధాన కార్యదర్శి దమరసింగ్ ప్రకాష్, బీసీ సంక్షేమ సంఘం విజయవాడ నగర అధ్యక్షులు చిప్పాడ చందు, మంగళగిరి స్వర్ణకార సంఘం నాయకులు జొన్నా దుల చలపతిరావు, మంద్రు రాము, బల్లారమణ, పాత మంగళగిరి పద్మ శాలి సంఘం అధ్యక్షులు వూట్ల పాల శ్రీనివాసరావు, మంద్రు సత్యనారా యణ, దామర్ల నారాయణ, బట్టు నారాయణరావు, కాటాబత్తుల రాంబాబు, దామర్ల మోహన్, వింజమూరి వాసు, కాట్రు ధనుంజయ రావు, కొల్లి నాగేంద్ర బాలాజీ, యోగేశ్వరరావు, వెనిగళ్ళ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.మంగళగిరి పట్టణ స్వర్ణకార సంఘం సీనియర్ నాయకులు చిల్లపల్లి శ్రీనివాస్, జొన్నాదుల చలపతిరావు, దీక్ష చేసిన వారందరికీ నిమ్మరసం ఇచ్చి రిలే నిరాహార దీక్షను విరమింప చేశారు.

# గుంటూరు లో కాపులు గరం గరం...సామాజిక న్యాయం ఇదేనా



గుంటూరు, మేజర్ న్యూస్ : గుంటూరు పార్లమెం టులో సుమారు 2,70,000 పై చులకు కాపు ఓటర్లు ఉన్నా కాపులకు ఒక్క సీటు కూడా ఇవ్వకపోవడం దుర్మార్గమని కాపు వివిధ సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేసారు.గురువారం అరండల్ పేటలోని ఒక హెూటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో కాపు నాయకులూ మాట్లాడారు.కాపునాడు రాష్ట్ర అధ్యక్షులు సంకటి లక్ష్మణ రావు మాట్లాడుతూ పొత్తులో ఉన్న పార్టీ లు ఏవి కూడా గుంటూరు పార్లమెంటు నియోజకవర్గం లో ఏ ఒక్క అసెంబ్లీ సీటు కూడా కాపులకు ఇవ్వక పోవడం చాలా దారుణం అని ఆవేదన వ్యక్తం చేసారు.అత్యధిక జనాభా కలిగిన మా కాపు సామాజికవర్గానికి గుంటూరు పార్లమెంటు లో ఒక్క సీటు కూడా ఇవ్వకుండా,తక్కువ బ్యాంకు కలిగిన ఇతర సామజిక వర్గానికి అత్యధిక సీట్లు కేటాయిం చడం చూస్తుంటే అర్ధమవుతుంది, సామాజికన్యా యం అంటే ఏంటో అని ఎద్దేవా చేశారు.సామజిక న్యాయం అంటే ఊకదంపుడు ఉపన్యాసాలు కాదని, అందరికి సమన్యాయం చేయడం అని ఎద్దేవా చేసారు.గుంటూరు పార్లమెంటు లో ని 5 జనరల్ అసెంబ్లీ నియోజకవర్గాలలో కాపులకు కచ్చితం గా ఒక సీటు ని ఇవ్వాలని లేని పక్షం లో ప్రతీ నియోజకవర్గం నుండి కాపు సంఘాల తరుపున ఒక స్వతంత్ర అభ్యర్ధి ని నిలబెడతాం అని హెచ్చరించారు.రాష్ట్ర కాపు జే ఏ సి చైర్మెన్ అమ్మ శ్రీని వాస్ నాయుడు మాట్లాడుతూ టిడిపి,జనసేన,బీజేపీ ఉమ్మడి పార్టీలు ప్రకటించిన అభ్యర్థుల జాబితాలలో గుంటూరు పార్లమెంటు లోని అసెంబ్లీ నియోజకవర్గాలలో ఎందుకు కాపు అభ్యర్థులను ప్రకటించలేదు అని ప్రశ్నించారు. కాపుల ఓట్లు మీకు అవసరం లేదా అని ప్రశ్నించా రు. కాపులకు సీట్లు ఇవ్వమని అడుగుతుంటే, జనసేన ఉంది కదా అని కుంటి సాకు చెప్పడం ఎంతవరకు సమంజసం అని అన్నారు.జనసేన పార్టీ ఒక కుల పార్టీ కాదని,ఒక రాజకీయ పార్టీ అని పేర్కొన్నారు.2 రోజుల్లో టిడిపి,జనసేన,బీజేపీ పార్టీలు పునరాలోచన చేసుకొని, గుంటూరు పార్లమెంటులోని 5 జనరల్ అసెంబ్లీ నియోజకవ ర్గాలలో కాపులకు ఒక్క సీటైనా కేటాయించకపోతే రానున్న ఎన్నికలలో కాపుల సత్తా ఏంటో చూపిస్తాం అని టీడీపీ,జనసేన, బీజేపీ పార్టీలని హెచ్చరించారు. కాపు రాజకీయ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు బొక్కిసం శివరామ్ మాట్లాడుతూ 2,70,000 పైచిలుకు కాపు ఓటర్లు ఉన్న,గుం టూరు పార్లమెంటులో అసెంబ్లీ నియోజకవర్గాలలో కనీసం కాపులకు ఒక్క సీటు కూడా కేటాయించక పోవడం టీడీపీ జనసేన బీజేపీ పార్టీలకు సిగ్గు చేటు అన్నారు.కుటుంబాలను,వ్యాపారాలని పక్కన పెట్టి పార్టీ కోసం అహర్నిశలు,అనునిత్యం పని చేసిన కాపులను పక్కన పెట్టడం దురదృష్టం అన్నారు.సామాజికంగానూ,ఆర్ధికంగాను ఎంతోమంది కాపులు రాజకీయాలలో ఉన్న కానీ, తక్కువ ఓటు బ్యాంకు కలిగిన ఒక సామాజిక వర్గానికె ఎక్కువ సీట్లు ఇవ్వడాన్ని ఖండించారు.2 ,3 రోజుల్లో కాపులకు గుంటూరు పార్లమెంటు లో ఒక అసెంబ్లీ సీటుని కేటాయించకపోతే కాపు సంఘాలనుండి గుంటూరు పార్లెమెంటు లో జనరల్ సీట్లు అయినా 5 నియోజకవర్గాలలో మరియు పార్లమెంటులో స్వతంత్ర అభ్యర్థులను సాపు సంఘాల నుండి పోటీ లో కి దించుతామని అల్టిమేటం జారీ చేసారు.ఈ కార్యక్రమంలో మిరియాల వెంకట్రావు కాపు నాడు సంఘం, పివిఆర్ కాపునాడు సంఘం,తెలగ అభ్యుదయ సంఘం,శ్రీకృష్ణ దేవరాయ సేవాసమితి,కాపు రాజకీయ చైతన్య వేదిక,కాపు పొలిటికల్ యాక్షన్ కమిటీ,కొప్పరాజు మారుతి కిశోరె,రాగం సదాశివ రావు, సదాశివరావు ,ఏనుగుల రమణ,సొరోతు శ్రీనివాసరావు,అడపా ప్రసాద్ బాబు,కొప్పరాజు మారుతి కిషోర్,నిశంకరరావు అమర్నాధ్,లక్ష్మిశెట్టి నాని,మేకల బాబు,దాసరి రంగ రావు, వెంకటేశ్వ ర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఆర్ఎంలో అంతర్జాతీయ పర్యావరణ సదస్సు

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో గురువారం 'ఆధునిక పర్యావరణ సమతుల్యత' అంశంపై మూడు రోజుల పాటు సాగే అంతర్జాతీయ నిపుణుల సదస్సు ప్రారంభమైంది. హైదరాబా ద్లోని నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ ప్రకాశ్ చౌహాన్ ముఖ్య అతిథిగా హాజరై సదస్సును ప్రారంభించారు. యూనివర్సిటీ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం ఏర్పాటు చేసిన ఈ సదస్సుకు వివిధ ప్రాంతాల నుంచి ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానంలో వందలాది మంది విద్యార్థులు, ప్రొఫెసర్లు పాల్గొన్నారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ పర్యవేక్షణలో కొనసాగిన సదస్సులో సెంటర్ ఫర్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఆఫ్ వేస్ట్ టెక్నాలజీ (యూఎస్ఏ)



ప్రొఫెసర్ ప్రకాశం టాటా కీలక ఉపన్యాసాన్ని అందించారు. ఈ సందర్భంగా వక్తలు పర్యావరణ సమతుల్యత, పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, కొనసాగాల్సిన పరిశోధనలపై ప్రసంగిం చారు. యూనివర్సిటీ విద్యార్థులు పర్యావరణ రంగంపై తయారు చేసిన 165 పరిశోధనా రంగ ప్రచురణల్లో 106 ఆర్టికల్స్ క్యూ ఒన్ జర్నల్స్‌లో ప్రచురితం కావడం విశేషమని యూనివర్సిటీ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం హెచ్‌వోడీ డాక్టర్ రంగభాష్యం పేర్కొన్నారు. అనంతరం ప్రత్యేకంగా తయారు చేసిన అబ్‌స్ట్రాక్ట్ బుక్‌లెట్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ సలహాదారు ప్రొఫెసర్ వీఎస్ రావు, కో ఆర్డినేటర్లు డాక్టర్ పంకజ్ పాఠక్, డాక్టర్ శోభశ్రీ కోదండరామన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యాంధ్రప్రదేశ్ సీఎం జగన్ సంకల్పం



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తున్నదని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. గుం టూరు పశ్చిమ నియోజ కవర్గం ఎన్టీఆర్ స్టేడియంలో రూ. 1.7 కోట్లతో కొత్తగా నిర్మించిన రెండు అంతస్తుల జిమ్‌ను గురువారం ఉదయం ఆమె ప్రారంభించారు. అనంతరం రూ. 96 లక్షలతో నిర్మించిన కోబాల్ట్ పేట ప్రధాన రహదారిని కూడా ప్రారంభిం చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడు తూ ప్రజల ఆరోగ్యానికి వ్యాయా మం తప్పనిసరి అని పేర్కొన్నా రు. నగరంలో ప్రజల వ్యాయామ అవసరాలకు అనుగుణంగా ఎన్టీఆర్ స్టేడియంలో అత్యాధునిక జిమ్‌ను ఏర్పాటుచేశామన్నారు. నగరానికి ఎంతో ముఖ్యమైన కోబాల్ట్ పేట రహ దారిని గొప్ప నిర్మించామని చెప్పారు. కంకరగుంట గేటు నుంచి లక్ష్మీపురం బేకర్స్‌ఫన్ వరకు నిర్మించిన ఈ రహదారి పశ్చిమ నియోజకవర్గ ప్రజలకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని వెల్లడిం చారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో చేయని విధంగా ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చేపట్టారని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ యువతలో ఉన్న నైపుణ్యాలను వెలికితీయడమే కాకుండా, యువతను క్రీడల వైపు దృష్టి మరల్చడం ద్వారా వారిని శారీరకంగా ఫిట్‌నెస్‌గా ఉండేటట్టు చేయడమే ఉద్దేశమన్నారు. యువతను క్రీడల వైపు ప్రోత్సహించడానికే వేలాది రూపాయలు ప్రోత్సాహక బహుమతులుగా ఇచ్చారని అన్నారు. బాబు కల్లబొల్లి కబుర్లు ఎవరూ నమ్మరుః ఎమ్మెల్సీ అప్పిరెడ్డి ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ద్వారానే ఎస్సీల సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఎన్నికల తరుణంలో చంద్రబాబు ఓట్ల కోసం ఎన్ని అబద్ధాలైనా ఆడతాడని, ప్రతిపక్షాల కల్లబొల్లి కబుర్లు నమ్మవద్దని విజ్ఞప్తిచేశారు. జిల్లాలో వైఎస్సార్ సీపీ అభ్యర్థులందరినీ అఖండ మెజార్టీతో గెలిపించి జగనన్నకు కానుకగా ఇవ్వాలని కోరారు. ఎమ్మెల్యే మద్దాళి గిరి మాట్లాడుతూ త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో గుంటూరు వెస్ట్ నియోజకవర్గంలో మంత్రి విడదల రజినిని భారీ మెజార్టీతో గెలిపించి, నియోజకవర్గంలో కొత్త చరిత్ర లిఖించాలని అన్నారు. నగర మేయర్, చిలకలూరిపేట వైఎస్సార్ సీపీ సమన్వయకర్త కావటి శివనాగ మనోహరనాయుడు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చాక ఈ అయిదేళ్లలో నగరంలో కోట్లాది రూపాయలు వెచ్చించి రోడ్లు, డ్రయిన్లు నిర్మించామని, గాంధీ పార్కు, శిల్పారామం లను అభివృద్ధి చేసి ప్రారంభించామని చెప్పారు. సంక్షేమంతో పాటు అభివృద్ధిని కూడా చేసి చూపించామని చెప్పారు. కార్యక్రమంలో ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, నాయకులు, పలువురు అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే ప్రభుత్వ ధ్యేయం



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : మహిళలు సాధికారిత సాధించే లక్ష్యంతో ఆర్థికంగా బలోపేతం చేసేటటువంటి ఉద్దేశంతో ప్రారంభి ంచిన కార్యక్రమం వైఎస్సార్ ఈబీసి నేస్తం పథకం అని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి పేర్కొ న్నారు. గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్. జగన్ మోహన్ రెడ్డి వైఎస్సార్ ఈబీసీ నేస్తం పథకం క్రింద రాష్ట్ర వ్యాప్తంగా రెడ్డి, కమ్మ, ఆర్యవైశ్య, బ్రహ్మణ, క్షత్రియ, వెలమలతో పాటు ఇతర ఓసీ సామాజిక వర్గాలకు చెందిన అర్హులైన 4,19,583 మంది పేద అక్కచెల్లెమ్మలకు రూ. 629.37 కోట్ల ఆర్థిక సాయాన్ని నంద్యాల జిల్లా బనగానపల్లె నుండి బటన్ నొక్కి నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో జమ చేసే కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారాన్ని గుంటూరు కలక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు మద్దాలి గిరిధర్ , రాష్ట్ర కృష్ణ బలిజ, పూసల కార్పోరేషన్ చైర్ పర్సన్ కోలా భవానీ మణికంఠ, రాష్ట్ర విభిన్నప్రతిభా వంతుల సహాయక కార్పోరేషన్ చైర్ పర్సన్ ముంతాజ్ పఠాన్, బీసి కార్పొరేషన్ ఈడీ దుర్గాబా యి లతో కలసి వీక్షించారు. కార్యక్రమం అనం తరం జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి మీడియా వారితో మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన 45 నుండి 60 సంవత్సరాల వయస్సు గల రెడ్డి, కమ్మ, ఆర్యవైశ్య, బ్రహ్మణ, క్షత్రియ, వెలమలతో పాటు ఇతర ఓసీ సామాజిక వర్గాలకు చెందిన మహిళలకు ఏటా 15 వేల రూపాయల చొప్పున మూడు సంవత్సరాలకు 45 వేల రూపాయల ఆర్థిక సాయం చేస్తూ మహిళలు సాధికారిత సాధించే లక్ష్యంతో ఆర్థికంగా బలోపేతం చేసేటువంటి ఉద్దేశంతో ప్రారంభించిన కార్యక్రమం ఈబీసి నేస్తం పథకం అని పేర్కొన్నారు. గుంటూరు జిల్లాలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 21,687 మంది లబ్దిదారులకు 32,53,05,000 రూపాయలు లబ్ది చేకూరుతుందన్నారు. ఏటా రూ. 15వేల వంతున అందించే ఆర్థిక సహాయాన్ని వారు సొంత వ్యాపారాలు చేసుకొని వారి కాళ్ళ మీద వాళ్ళు నిలబడేలా తోడ్పాటు అందిస్తుందన్నారు. ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయంతో పాటు , బ్యాంకుల నుండి లోన్ ద్వారా గాని , లేదా ఇతర వనరులు సమకూర్చుకొని వ్యాపారాలు విస్తరించుకోవడం లేదా క్రొత్తగా వ్యాపారాలు మొదలు పెట్టడం ద్వారా మహిళలు వారికి ఇష్టమైన ఏ రంగంలోనైనా పెట్టుబడులు పెట్టుకోవచ్చని తద్వారా ఆర్థికంగా పురోగతి చెందాలని కోరుతున్నానన్నారు. డబ్బులు వృధా చేయకుండా కుటుంబ ఆర్థిక పురోగతికి మహిళలు పాటుపడతారు కాబట్టే మహిళల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరుగుతుందని , మంచి ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం లబ్ది పొందిన కుటుంబాలకు మంచి జరగాలని కోరుకుంటు న్నానన్నారు. అనంతరం 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 21,687 మంది లబ్దిదారులకు 32,53,05,000 రూపాయలు నమూనా చెక్కును అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుంటూరు నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ బాలవజ్ర బాబు , లబ్దిదారులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలు జరగకుండా బ్లాక్ స్పాట్లు గుర్తించాలి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : జిల్లాలో రహదారులపై ప్రమాదాలు జరగకుండా బ్లాక్ స్పాట్ లను గుర్తించి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి అవసరమైన భద్రత చర్యలు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. గురు వారం కలెక్టరేట్ లోని వీసీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి అధ్యక్షతన జిల్లా రహదారి భధ్రత కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు అన్ని ప్రధాన కూడళ్ళలో ట్రాఫిక్ సిగ్నల్స్ సక్రమంగా పనిచేసేలా పోలీస్, మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అతివేగంగా, నిర్లక్ష్యంగా, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని గుర్తించి కేసు లు నమోదు చేయాలన్నారు. నల్లపాడు రహదారి పాలిటెక్నిక్ కళాశాల వద్ద ప్రమాదాలు జరగకుండా అవసరమైన భద్రత చర్యలు తీసుకోవాలని జాతీయ రహదారుల శాఖ అధికారులను ఆదేశించారు. కంకరగుంటర ఫ్లై ఓవర్ కు ఇరువైపుల రహదారులపై ప్రమాదాల నివారణకు నియమించిన కమిటీ సూచనలు మేరకు అవసరమైన చర్యలు తీసుకోవాలని మున్సిపల్, ఆర్ అండ్ బీ అధికారులకు సూచించారు. రహదారి ప్రమాదాల వివరాలను ఐరాడ్ యాప్ లో ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలన్నారు. సుధీక్షణ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తేది. 13-04-2024 న ఉచితంగా కృత్రిమ కాళు ్ళ పంపిణీ శిబిరం ప్రచార పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి ఆవిష్కరించారు. సమావేశంలో జిల్లా ఉప రవాణా కమిషనర్ షేక్ కరీం, ఆర్ అండ్ బీ ఎస్ఈ శ్రీనివాస మూర్తి, డీఎంహెచ్ఓ డా. విజయలక్ష్మి, ఎక్సైజ్ సూపరిం టెండెంట్ కె వెంకట రామిరెడ్డి, నగరపాలక సంస్థ ఎస్ఈ సుందరరామిరెడ్డి, ఎంటీఎంసీ అదనపు కమిషనర్ ప్రకాష్, డీఎస్పీ వివి నాయుడు, ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్ డా. విజయ ప్రకాష్, జాతీయ రహదారుల డిప్యూటీ మేనేజర్ ప్రజన్నకుమార్, జిల్లా రహదారి భద్రత కమిటీ సభ్యులు, సుదీక్షణ్ ఫౌండేషన్ డైరక్టర్ ఆర్ రాజకుమారి, పంచాయితీ రాజ్ అధికారులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళిని పక్కాగా అమలు చేయాలి



గుంటూరు, మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికల్లో ఎన్నికల ప్రవర్తన నియమా వళిని పకడ్బందీగా అమలు చేయటానికి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ టీంలు (ఎంసిసి) ప్రణాళికాబద్ధంగా విధులు నిర్వహించాల్సి ఉంటుందని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ ఈఆర్ఓ కీర్తి చేకూరి తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుపై గురువారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో మాస్టర్ ట్రైనర్ల ద్వారా నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక అధికారులు, ప్లానింగ్ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా గుంటూరు తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల్లో సార్వత్రిక ఎన్నికల్లో ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలు చేయాలన్నారు. కోడ్ వచ్చిన వెంటనే ఎంసిసి బృందం విధుల్లో ఉండాలని, రాజకీయ పార్టీల పోస్టర్స్, బ్యానర్స్, హోర్డింగ్స్, బోర్డ్ లను తక్షణం తొలగిం చాల్సి ఉంటుందన్నారు. ప్రింటింగ్ ప్రెస్ పేరు, అభ్యర్థి, పార్టీ పేర్లు లేకుండా పోస్టర్స్, బ్యానర్స్ ప్రింట్ చేస్తే వాటిని సీజ్ చేయాలన్నారు. శిక్షణలో మాస్టర్ ట్రైనర్లు తెలిపిన అంశాలతో పాటుగా ఎన్నికల సంఘం రూపొందించిన ఎంసిసి హ్యాండ్ బుక్ ని క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని, అప్పుడే కోడ్ పై సమగ్ర అవగాహన కల్గుతుందని పేర్కొన్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలు, పార్టీలు, అభ్యర్థుల ఖర్చులు, అనధికారికంగా తరలించే మద్యం, నగదు, బహుమతులను అరికట్టేందుకు పూర్తి సన్నద్ధతతో ఉండాలని స్పష్టం చేశారు. షెడ్యూల్ ప్రకటించినప్పటి నుంచి ప్రతి రోజు ఎన్నికల సంఘం నిర్దేశించిన ఫార్మేట్ లో వివరాలను రిటర్నింగ్ అధికారికి అందించాలన్నారు. ఒక్కో టీం కు పట్టణ ప్రణాళిక అధికారులు, ప్లానింగ్ కార్యదర్శి, దళం సభ్యులను కేటాయిస్తూ ప్రొసీడింగ్స్ ఇవ్వాలని ఏఈఆర్ఓ, సిటి ప్లానర్ ని ఆదేశించారు. కార్యక్రమంలో ఏఈఆర్ఓలు ప్రదీప్ కుమార్, శేషన్న, మాస్టర్ ట్రైనీలు, ఎంసిసి విధులు కేటాయించబడిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా బొగ్గరం తిరునాళ్ళ



ఈపూరు మేజర్ న్యూస్: మండలం లోని బొగ్గరం గ్రామంలో వేంచేసి వున్నా శ్రీ ప్రసన్నాంజ నేయ స్వామి తిరుణాల ను గురువారం గ్రామ స్తులు ఘనంగా జరుపు కున్నారు. తిరునాళ్లను పురస్కరించుకొని భక్తులు స్వామివారికి ఆకు పూజ, సింధూర పూజలు చేసి,ప్రత్యేక పూజలు జరిపారు.మహిళలు పొంగల్ పొంగించి స్వామివారికి నైవేద్యం ప్రసాదంగా సమర్పించారు.ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు సోమవారం దర్శించుకుని పూజలు చేశారు.శివశక్తి లీలాంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గుడికి వచ్చిన భక్తుల సౌకర్యార్థం పులిహోర, తాగునీరు ఏర్పాటు చేశారు.పులిహోర పంపిణీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జీవీ పాల్గొని పంపిణీ చేశారు.ఆలయానికి గుండె పల్లి కి చెందిన భారీ లైటింగ్ ఏర్పాటు చేశారు.తిరుణాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వినుకొండ రూరల్ సీఐ ఉప్పుటూరి సుధాకర్ బాబు ఆధ్వర్యంలో ఈపూర్ ఎస్సై ఎస్కే మహమ్మద్ ఫిరోజ్ పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

# తెనాలి పోలీసుల అదుపులో తెదేపా సోషల్ మీడియా కార్యకర్త

గుంటూరు, మేజర్ న్యూస్ : తెదేపా సోషల్ మీడియా కార్యకర్త పసుమర్తి రాంబాబును తెనాలి పోలీసులు గురువారం విజయవాడలో అదుపులోకి తీసు కున్నారు. గురువారం తెల్లవారుజామున వచ్చిన పోలీసులు అజిత్‌సింగ్ నగర్ లోని ఇంటి నుంచి అతడిని తీసుకెళ్లారు. ఏ కేసులో అదుపులోకి అనేది కుటుంబసభ్యులకు చెప్పకుండా తీసుకుని వెళ్లడంతో కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది. ఇటీవల తెనాలికి చెందిన గీతాంజలి అనే మహిళ ఆత్మహత్య చేసుకుంది. ఈ కేసులోనే రాంబాబును అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. అతడికి న్యాయ సహాయం అందించేందుకు తెదేపా లీగల్ సెల్ న్యాయవాదులు ప్రయత్నాలు చేస్తున్నారు.

# చంద్రబాబు నిర్ణయమే మాకు శిరోధార్యం

గుంటూరు, మేజర్ న్యూస్ : ఈ రోజు టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టికెట్ ను సామజిక కారణాలతో ఒక బిసి మహిళా గళ్ళా మాధవికి కేటాయించటం జరిగిందని పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు నిర్ణయమే తనకు శిరోధార్యం అని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర తెలిపారు. గురువారం బిసి సామజికవర్గం నుండి టికెట్ ఆశించిన బిసి నేతలయిన తాళ్ల వెంకటేష్ యాదవ్, నిమ్మలశేషయ్యల నివాసాలకు కోవెలమూడి రవీంద్ర స్వయంగా వెళ్లి, వారికి టికెట్ రాకపోవటానికి గల కారణాలు వివరించారు. అధినేత నిర్ణయానికి అందరమూ కట్టుబడి పార్టీ ప్రకటించిన అభ్యర్థి గళ్ళ మాధవి గెలుపునకు కృషి చేసి, అధినేతకు బహుమతిగా అందిదామని కోవెలమూడి రవీంద్ర తెలిపారు. కోవెలమూడి రవీంద్ర సూచనలతో ఇరువురు బిసి నేతలు ఏకాభిప్రాయం వ్యక్తం చేసి కోవెలమూడి రవీంద్ర సూచనలకు అనుగుణంగా పార్టీ అభ్యర్థి గెలుపుకు కృషి చేస్తామన్నారు.

# ఓటర్ క్లైములు సత్వరమే పరిష్కరించాలి

గుంటూరు, మేజర్ న్యూస్ : గుంటూరు నగరంలోని తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల వారీగా ఓటర్ల జాబితా పై అందిన క్లైమ్స్ ని యుద్ధప్రాతిపదికన పరిష్కారం చేయాలని, క్లైమ్స్ వారీగా బిఎల్ఓలు, సూపర్వైజరి అధికారులు పూర్తి భాధ్యత తీసుకోవాలని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ ఈఆర్ఓ కీర్తి చేకూరి ఆదేశించారు. తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల్లో ఓటర్ల జాబితాపై అందిన ఫిర్యాదులు, అర్జీల పరిష్కారంపై సూపర్వైజరి అధికారులతో గురువారం కమిషనర్ చాంబర్ లో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా గుంటూరు తూర్పు, పశ్చిమ నియోజికవర్గాల్లో ఓటర్ల జాబితా పై అందిన ఆర్జీలను వెంటనే పరిష్కారం చేయాలని, బిఎల్ఓల వారిగా పెండింగ్ ఉన్నవారి వివరాలతో సూపర్వైజరి అధికారులు సమీక్షించి, క్షేత్ర స్థాయి పరిశీలన చేసి చర్యలు తీసుకోవాలన్నారు. సూపర్వైజరి అధికారులు ఆర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, ఎప్పటికప్పుడు పరిష్కారం చేసేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఎన్నికల విధులు కేటాయించబడిన కంప్యూటర్ ఆపరేటర్లు తమకు సూపర్వైజరి అధికారుల సంతకాలతో అందిన ఆర్జీలను ఏఈఆర్ఓ, ఆర్.ఓ.ల దృష్టికి తీసుకెళ్ళి క్లోజ్ చేయాలన్నారు. ఎన్నికల విభాగ సూపరిండెంట్లు సూపర్వైజరి అధికారులతో సమన్వయం చేసుకోవాలని, కొన్ని పోలింగ్ బూత్ ల్లో అందిన క్లైమ్స్ ని క్షేత్ర స్థాయి పరిశీలనకు తాము కూడా వస్తామని తెలిపారు. సమావేశంలో ప్రసాద్, పద్మ, సూపర్వైజరి అధికారులు పాల్గొన్నారు.

# సామాన్యుడి పక్షాన గళం... జనసేన



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : విలువలతో కూడిన రాజకీయాలు చేయాలి.. భావితరాలకు ఆదర్శవంతంగా నిలబడాలి.. సామాన్యుడి తరఫున గళం విప్పాలన్న ఉద్దేశంతో పవన్ కళ్యాణ్ దశాబ్దం క్రితం జనసేన పార్టీని స్థాపించినట్టు పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. రాష్ట్ర విభజన అనంతరం స్వార్ధ రాజకీయాలు, కుల, మత, ప్రాంతాలకు అతీతంగా సైద్ధాంతిక విలువలతో జనసేన అడుగులు వేస్తోందని తెలిపారు. అప్పటి నుంచి దశాబ్దాలుగా ఉన్న పార్టీలను ఎదుర్కొంటూ, పోరాటాలు చేసుకుంటూ పార్టీని ముందుకు తీసుకువెళ్లిన తీరు అద్భుతమన్నారు. జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన అలాంటి స్ఫూర్తిదాయక ప్రస్థానం కొనసాగిస్తున్న పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కి, జనసైనికులకు, వీర మహిళలకు శుభాకాంక్షలు తెలియచేస్తున్నట్టు తెలిపారు. తెనాలి నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడులను ఘనంగా నిర్వహించారు. కార్యాలయంపై పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం మనోహర్ మాట్లాడుతూ.. "ఒక పార్టీగా దశాబ్ద కాలంగా చేస్తున్న పోరాటాన్ని ప్రజలు మరచిపోరు. స్థానిక ఎన్నికల్లో, సార్వత్రిక ఎన్నికల్లో బలంగా నిలబడ్డాం. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సమయాభావ పరిస్థితుల వల్ల నియోజకవర్గాల వారీగా ఆవిర్భావ వేడుకలు చేయాలని శ్రీ పవన్ కళ్యాణ్ గారు పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో ప్రతి జనసైనికుడు, వీర మహిళ పొత్తు ధర్మాన్ని పాటిస్తూ టీడీపీ, బీజేపీలను సమన్వయపరుచుకుంటూ ముందుకు వెళ్లాలి. దేశానికి మోదీ నాయకత్వ ఆవశ్యకతను పవన్ కళ్యాణ్ గుర్తించారు. యువతకు ఉపాధి, మహిళలకు రక్షణ, రైతుకు సాయం, రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకువచ్చే అంశాల మీద దృష్టి సారించే విధంగా రానున్న రోజుల్లో మంచి ప్రభుత్వ ఏర్పాటుకు కృషి చేద్దాం" అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ తెనాలి నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు

# గుంటూరు పశ్చిమలో మరోసారి టీడీపీ జెండా ఎగరవేస్తాం - కోవెలమూడి రవీంద్ర, పిడుగురాళ్ల మాధవి



గుంటూరు, మేజర్ న్యూస్ : గుంటూరు పశ్చిమలో మరోసారి టీడీపీ జెండా ఎగరవేస్తామని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర, పశ్చిమ నియోజవర్గ టీడీపీ అభ్యర్ధి పిడుగురాళ్ల/గళ్ళా మాధవి పేర్కొన్నారు. గురువారం టీడీపీ అధినేత శ్రీ నారా చంద్రబాబు నాయుడు టికెట్ ప్రకటించిన అనంతరం పిడుగురాళ్ల/గళ్ళా మాధవిలి, టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్రను గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకముగా కలిసి, తన గెలుపుకు సహకరించవలసినదిగా కోరారు. కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ పార్టీ గెలుపుకు తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని, ఇరువురమూ సమన్వయముతో కలిసి పార్టీని గెలిపించుకుందామని కోవెలమూడి రవీంద్ర, పిడుగురాళ్ల/గళ్ళా మాధవి తెలిపారు.

# చంద్రబాబుతో మన్నవ భేటీ



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఎమ్మెల్సీ లేదా గుంటూరు మేయర్ గా అవకాశం కల్పిస్తానని మన్నవ మోహన కృష్ణ కు గురువారం చంద్రబాబు హామీ ఇచ్చారు. గుంటూరు పశ్చిమ సీటు ఆశించిన ఆయన కొంత అసంతృప్తికి గురయ్యారు. ఈ మేరకు గురువారం చంద్రబాబును కలిసి మాట్లాడారు చంద్రబాబునాయుడు మన్నవ మోహన కృష్ణ తో మాట్లాడుతూ గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో మీకు మంచి పేరుంది కానీ సామాజిక వర్గల. సమతుల్యంలో భాగంగా ఈ నియోజకవర్గానికి బిసి. అభ్యర్ధిని ఎంపిక చెయ్యాల్సిన అవశ్యకత ఏర్పడింది, అందుకే బీసీ మహిళ అభ్యర్థిని. ఎంపిక చేయటం జరిగింది అని అన్నారు. చంద్రబాబునాయుడు మోహన కృష్ణ తో మాట్లాడుతూ అనేక సంవత్సరాలనుండి తెలుగుదేశంపార్టీకి అమెరికాలోనూ, ఆంధ్రాలోనూ అంకిత భావంతో పని చేస్తూ, అలాగే తెలుగుదేశం పార్టీకి ఎప్పుడూ ఆర్థికంగా అండగా వుంటూ, పార్టీకి ఎప్పుడు ఎలాంటి అవసరమున్నా పార్టీకి వెన్నుదన్నుగా ఉంటూ, టీడీపీ కష్టకాలంలో వున్నప్పుడు కార్యకర్తలకు అన్ని విధాలుగా అండగా నిలబడి పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, పార్టీ పట్ల అంకితభావంతో పని చేసిన నీకు తెలుగుదేశం పార్టీ తప్పకుండా న్యాయం చేస్తుంది, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ఎమ్మెల్సీ పదవి కానీ గుంటూరు నగర మేయర్ పదవి కానీ తప్పకుండా ఇస్తానని నారా చంద్రబాబు నాయుడు మన్నవ మోహన కృష్ణ గారికి హామీ ఇచ్చారు. మోహన కృష్ణ మాట్లాడుతూ అధినేత మాటను శిరస్సావహిస్తాను. తెలుగుదేశం పార్టీకి నేను చేసిన సేవలను చంద్రబాబు గుర్తించి అభినందించటం చాలా సంతోషంగా వుంది. గుంటూరు పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే సీటు ఎవరికిచ్చినా దగ్గరుండి మంచి మెజారిటీ తో గెలిపిస్తానని చంద్రబాబుకి చెప్పటం జరిగింది. ఎన్నో సంవత్సరాల నుండి తెలుగుదేశం పార్టీ కోసం నేను పడిన కష్టానికి టీడీపీ అధికారంలోకి రాగానే ఎమ్మెల్సీ పదవి గాని గుంటూరు నగర మేయర్ పదవి గాని ఇస్తానని చంద్రబాబు నాయుడు గారు హామీ ఇవ్వటం సంతోషంగా ఉందని మన్నవ మోహన కృష్ణ అన్నారు.

# ఎస్సీల సంక్షేమానికి వైకాపా ప్రభుత్వంపెద్ద పీట - మంత్రి విడదల రజిని



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఎస్సీల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్న ప్రభుత్వం తమదేనని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. గుంటూరు నగరం 38వ డివిజన్ గుజ్జనగుండ్లలో రూ.25 లక్షలతో నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ హాలును గురువారం ఉదయం ఆమె ప్రారంభించారు. అక్కడే రూ.10 లక్షలతో నిర్మించిన మరో రహదారిని కూడా ప్రారంభించారు. కార్యక్రమానికి మంత్రి విడదల రజిని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని విజయవాడ నడిబొడ్డున నెలకొల్పడం ద్వారా ఆయనకు సముచిత గౌరవం కల్పించారని అన్నారు. విజయవాడలో అంబేద్కర్ స్మృతి వనం దేశంలోనే గొప్ప పర్యాటక ప్రాంతంగా మారిందని పేర్కొన్నారు. రాజధానిలో పేదలకు ఇళ్ల స్థలాలిస్తే సామాజిక సమతుల్యం దెబ్బతింటుందంటూ కోర్టులో తెలుగుదేశం పార్టీ దారుణమైన పిటిషన్లు వేసిందని మండిపడ్డారు. చంద్రబాబుకు మొదటి నుంచి ఎస్సీలంటే చిన్నచూపు అని దుయ్యబట్టారు. ఎవరైనా ఎస్సీల్లో పుట్టాలని కోరుకుంటారా అని వ్యాఖ్యానించిన చరిత్ర బాబుది అని ధ్వజమెత్తారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చాక ఈ అయిదేళ్లలో ఎస్సీల సంక్షేమానికి వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నవరత్నాల పథకాల ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు చెందిన పేద కుటుంబాలన్నీ లబ్ది పొందాయని పేర్కొన్నారు. విద్య, వైద్యం ఉచితంగా పొందడం ద్వారా ఎస్సీ కుటుంబాలు అప్పులపాలవకుండా ఒడ్డున పడి ఆర్థికంగా నిలదొక్కుకోగలిగాయని అన్నారు. నగర అభివృద్ధి లక్ష్యంగాః మంత్రి గుంటూరు నగర అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని మంత్రి తెలిపారు. మౌలిక వసతుల కల్పనలో రాజీ పడకుండా ముందుకు వెళుతున్నామని వెల్లడించారు. గుంటూరును గొప్ప నగరంగా తీర్చిదిద్దుతున్నామని, ఎక్కడికక్కడ సమస్యలు లేకుండా చేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక డివిజన్ ఇన్‌చార్జి బొగిశం ప్రసాద్, ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, డివిజన్ల ఇన్‌చార్జిలు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ సంస్థల చైర్మన్లు, డైరెక్టర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిరస్మరణీయుడు వైఎస్సార్ - మంత్రి విడదల రజిని



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని అన్నారు. గుంటూరు నగరంలోని అరండల్ పేటలో ఉన్న జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయం వద్ద గురువారం ఉదయం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని మంత్రి విడదల రజిని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలుగు వారు ఉన్నంత కాలం ఆయన పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. తండ్రి బాటలో ఆయన ఆశయసాధనకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కృషిచేస్తున్నారని, పేదలకు మేలు చేయడంలో తండ్రి కంటే రెండడుగులు ముందుకు వేశారని అన్నారు. పేదలకు మేలు చేస్తున్న జగన్‌ను ఓడంచడానికి రానున్న ఎన్నికలలో పెత్తందారీ పార్టీలన్నీ ఏకమయ్యాయని, ప్రజలు విజ్ఞతతో వ్యవహరించి వారికి గుణపాఠం చెప్పాలని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, ఎమ్మెల్యే మద్దాళి గిరి, నగర మేయర్ కావటి శివనాగ మనోహర నాయుడు, ఆయా డివిజన్ల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.